అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:04 సంచిక :348 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ సోమవారం- 01 - సెప్టెంబర్- 2025

## సెప్టెంబర్ నెలలోనూ 109 శాతం అత్యధిక వర్షాలు

ఉత్తరాఖండ్, దక్షిణ హరియ్యాణా, ఢిల్లీ, ఉత్తర రాజస్థాన్‌లకు భారీ వర్షసూచన

దక్షిణ, ఈశాన్య, తూర్పు, వాయవ్య భారత్‌లలో తక్కువ వర్షాలే- ఉత్తరాఖండ్‌లో నదులు ఉప్పొంగే ముప్పు



ఢిల్లి : దేశంలో సెప్టెంబరు నెలలోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షాలే కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. సాధారణంగా ఏటా సెప్టెంబరులో 167.9 మిల్లీమీటర్ల వర్షపాతం కురుస్తుంటుంది. అయితే ఈసారి అదే నెలలో సాధారణం కంటే 109 శాతం ఎక్కువ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని ఐఎండీ పేర్కొంది. మిగతా..2లో

## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ షూటర్ల సత్తా

తమిళ నిర్మాత, సూర్య 2డీ సంస్థ సీఈఓ రాజశేఖర్ కుమార్తె ఆంత్రాకు రెండు పతకాలు

వ్యక్తిగత విభాగంలో కాంస్యం, టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం కైవసం

వ్యక్తిగత విభాగంలో మూడు పతకాలూ తమిళనాడు అమ్మాయిలకే

2028 ఒలింపిక్స్‌లో స్వర్ణమే లక్ష్యమని తెలిపిన ఆంత్రా తండ్రి



ప్రముఖ తమిళ నటుడు సూర్యకు చెందిన '2డీ ఎంటర్‌టైన్‌మెంట్' నిర్మాణ సంస్థ సీఈఓ, నిర్మాత రాజశేఖర్ పాండ్యన్ కుమార్తె ఆంత్రా రాజశేఖర్ అంతర్జాతీయ షూటింగ్ లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కజకిస్థాన్‌లో జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఏకంగా రెండు పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేసింది. ఈ పోటీల్లో ఆమె ఒక స్వర్ణం, ఒక కాంస్యం గెలుచుకుంది. మిగతా..2లో

## మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం

- ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం
- స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని పిలుపు
- ఆహ్వాన లేఖను పంపిన ఆస్ట్రేలియన్ హైకమిషన్


వివరాలు 2లో..

అమరావతి : ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు మంత్రి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి మంత్రికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ప్రతిష్టాత్మక స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో పాల్గొనాలని మంత్రి లోకేశ్కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రశంసించింది. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేశ్ ను కోరింది. గత 20 ఏళ్లలో భారత్ కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు ఈ కార్యక్రమం ద్వారా ఆస్ట్రేలియాలో పర్యటించారని పేర్కొంది. 2001లో ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఇందులో పాల్గొన్నారని వెల్లడించింది. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావడం ద్వారా ఆస్ట్రేలియాలోని కీలక రాజకీయ నేతలు, విద్యారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు,

## ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డులు..
## తెనాలిలో స్వయంగా అందించిన మంత్రి నాదెండ్ల

- తెనాలి నియోజకవర్గం నందివెలుగులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 1.46 కోట్ల కుటుంబాలకు కొత్త కార్డుల పంపిణీ లక్ష్యం
- సెప్టెంబర్ 15లోగా ఇంటింటికీ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామన్న మంత్రి నాదెండ్ల
- క్యూఆర్ కోడ్, పోర్టబులిటీ సౌకర్యాలతో ఆధునిక సాంకేతికతతో కార్డులు
- అభివృద్ధి, సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ముందుందని తెలిపిన కేంద్ర మంత్రి పెమ్మసాని
- ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల హామీని అమలు చేస్తున్నామని వెల్లడి


మిగతాది 2లో

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 1.46 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని నందివెలుగు గ్రామంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి మంత్రులు స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 15వ తేదీలోగా ప్రతి ఇంటికీ స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్డుల ద్వారా రాష్ట్రంలోని సుమారు నాలుగు కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు.

## పాక్‌కు సపోర్ట్ చేసిన చైనాతో స్నేహమేంటి

### జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై కాంగ్రెస్ ఫైర్

- భారత్, చైనా సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం నెలకొందన్న మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఫైర్
- మోదీ ప్రభుత్వం వెన్నుముక లేనట్లు ప్రవర్తించిందని విమర్శ

ఢిల్లి : చైనాలోని తియాంజిన్?లో ఆ దేశ అధ్యక్షుడు జిన్?పింగ్, ప్రధాని మోదీ? మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలపై కాంగ్రెస్? విమర్శలు గుప్పించింది. భారత్?–చైనా సరిహద్దుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని మోదీ ప్రకటించడాన్ని తప్పుబట్టింది. చైనా బెదిరింపుల వల్ల ఇలా అన్నారని అనుకోవాలా? లేదా మోదీ సర్కార్ వెన్నెముక లేనితనం అని నిర్వచించాలా? అని ప్రశ్నించింది. "2020 జులైలో గల్వాన్? లోయలో చైనా దురాక్రమణకు పాల్పడింది. ఆ సమయంలో మన వీర జవాన్లు 20 మంది దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. దీనిని ఖండించాల్సిన మన ప్రధాని మోదీ, 2020 జూన్? 19న చైనాకు



క్లీన్ చీట్? ఇచ్చారు. వాస్తవానికి లద్ధాఖ్?లోని మన భూభాగం నుంచి చైనా వెనక్కు వెళ్లాలని మన ఆర్మీ చీఫ్? డిమాండ్ చేశారు. కానీ దీనిని సాధించడంలో మోదీ సర్కార్? పూర్తిగా విఫలమైంది. పైగా ఇప్పుడు చైనాతో సయోధ్యకు సిద్ధమైంది. ఈ విధంగా చైనా ప్రాదేశిక దురాక్రమణను చట్టబద్ధం చేసింది."

– జైరాం రమేశ్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎక్స్? పోస్ట్?

పాక్?కు సాయం చేసిన చైనా మిగతా..2లో

## అభ్యర్థుల కోసం మోదీ 'ప్రతిభా సేతు' పోర్టల్

125వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రకటన



ఢిల్లి : యూపీఎస్సీ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా ప్రతిభా సేతు పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా యూపీఎస్సీ అభ్యర్థులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. 125వ మన్ కీ బాత్ సందర్భంగా ఈ విషయాన్ని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో స్వదేశీ వస్తువులు, ఆకస్మిక వరదలు, క్రీడలపై ప్రధాని మోదీ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. 'యూపీఎస్సీ పేరు వినే ఉంటారు. దేశంలో అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒక్కటైన సివిల్ సర్వీసెస్ పరీక్షలను యూపీఎస్సీ నిర్వహిస్తుంది. అత్యంత ప్రతిభావంతులైన వేలాది మంది అభ్యర్థుల స్వల్ప తేడాతో తుది జాబితాలో చోటు కోల్పోతుంటారు. ఫలితంగా వారు వేరే పరీక్షల కోసం మళ్లీ సిద్ధం కావాల్సి ఉంటుంది. దీని వల్ల సమయం, డబ్బు రెండు కోల్పోతారు. అలాంటి వారి కోసం కొత్తగా డిజిటల్ పోర్టల్‌ను ప్రారంభించాం. దాని పేరు ప్రతిభా సేతు. ప్రతిభా సేతులో యూపీఎస్సీ నిర్వహించే పరీక్షల్లో అన్ని దశలు దాటి తుది జాబితాలో చోటు దక్కని వారి డేటా ఉంటుంది. ఈ పోర్టల్‌లో 10వేల మందికిపైగా ప్రతిభావంతులైన డేటా ఉంది. ఈ పోర్టల్ ద్వారా ప్రైవేటు సంస్థలు అభ్యర్థుల సామర్థ్యాన్ని తెలుసుకొని ఉద్యోగాలు ఇవ్వొచ్చు. మిగతా..2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్‌ఎస్ నేత కేటీఆర్ సవాల్

- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టాలని డిమాండ్
- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు కోసం పోరాడాలని పిలుపు
- బీసీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ
- తెలంగాణ సాధనలో కేసీఆర్ దీక్షను గుర్తు చేసిన కేటీఆర్
- బీసీ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు అని స్పష్టీకరణ


2

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ కీలక సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు కేంద్రం ఆమోదం పొందేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం శాసనసభలో పంచాయతీ రాజ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. "ప్రధానికి ఐదుసార్లు లేఖ రాశానని ముఖ్యమంత్రి చెబుతున్నారు. అపాయింట్‌మెంట్లు అడగడం కాదు, చిత్తశుద్ధిని చాటుకోవాలి. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే, రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ బిల్లు పాసయ్యే వరకు నిరవధిక నిరాహార దీక్షకు దిగాలి"

## నిజాంను మించిన శ్రీమంతుడు కావాలనేదే కేసీఆర్ కోరిక

- తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లను దోచుకునేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు.
- కేసీఆర్‌కు ధనాశ, దురాశ కలగడం మూలంగానే లొకేషన్ మార్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



హైదరాబాద్ : కాళేశ్వరం కమిషన్ నివేదిక పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం అసెంబ్లీలో నిర్వహించిన చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లను దోచుకునేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. ఆనాడు మహారాష్ట్రతో చర్చ జరిగింది కేవలం ప్రాజెక్టు ఎత్తు గురించే అని గుర్తుచేశారు. కావాలనే హరీష్ రావు పదే పదే తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు ఉన్నాయని చెప్పినా మీరెందుకు వినలేదని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టుకు మిగతా..2లో

## సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవం


2

- ఈసారి వేడుకలు మరింత ఘనంగా నిర్వహిస్తామని కేంద్రం ప్రకటన
- మన్ కీ బాత్'లో ఆపరేషన్ పోలోను గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ
- సర్దార్ పటేల్ చొరవతోనే నిజాం పాలన నుంచి విముక్తి
- తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది
- ప్రధాని వ్యాఖ్యలపై బండి సంజయ్, కిషన్ రెడ్డి హర్షం

## మొదటి పేజి తరువాయి

## మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం

ప్రవాస భారతీయులతో సమావేశమయ్యే అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ఏపీ అభివృద్ధి ప్రాధాన్యతలు.. ముఖ్యంగా విద్యారంగం, నైపుణ్యాలు, పెట్టుబడులు, ఆక్వాకల్చర్, మౌలిక వసతులపై ఆస్ట్రేలియాతో చర్చించేందుకు ఈ పర్యటన దోహదం చేస్తుంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేత కేటీఆర్ సవాల్

అని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో తెలంగాణ సాధన కోసం కేసీఆర్ ఢిల్లీ వెళ్లి, లక్ష్యం నెరవేరే వరకు తిరిగి రానని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. "అదే తరహా పట్టుదలను రేవంత్ రెడ్డి కూడా ప్రదర్శించాలి. బీసీ బిల్లు సాధించే వరకు ఢిల్లీలోనే ఉండాలి" అని అన్నారు. 2004లోనే దేశంలో తొలిసారిగా ప్రత్యేక ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ కావాలని కేసీఆర్ డిమాండ్ చేశారని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన, చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపామని వివరించారు. బీసీ రిజర్వేషన్లపై ఐదుసార్లు మాట మార్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ తీసుకురావాలని డిమాండ్ చేశారు. "42 శాతం బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌కు మేము పూర్తిగా మద్దతు ఇస్తున్నాం. కానీ చట్టాలు లొసుగులు లేకుండా ఉండాలి. లేదంటే న్యాయ సమీక్షలో అవి నిలబడవు. కేవలం ప్రకటనలు కాదు, నిబద్ధత ముఖ్యం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ షూటర్ల సత్తా

కజకిస్థాన్‌లోని షిమ్కెంట్ నగరంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఆంత్రా అద్భుత ప్రదర్శన కనబరిచింది. 'ట్రాప్ ఉమెన్ యూత్' వ్యక్తిగత విభాగంలో పోటీపడిన ఆమె కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. విశేషమేమిటంటే, ఇదే విభాగంలో స్వర్ణం, రజతం కూడా భారత క్రీడాకారిణులకే దక్కాయి. తనిష్కా సెంథిల్ కుమార్ స్వర్ణం గెలవగా, నీలా రాజా బాలు రజత పతకం సాధించారు. ఈ ముగ్గురూ తమిళనాడుకు చెందిన వారు కావడం గమనార్హం. ఇక టీమ్ ఈవెంట్‌లోనూ భారత అమ్మాయిలు సత్తా చాటారు. ఆంత్రా, తనిష్కా, నీలా కలిసికట్టుగా పోటీపడి 'ట్రాప్ ఉమెన్ యూత్ టీమ్' విభాగంలో భారత్‌కు స్వర్ణ పతకాన్ని అందించారు. ఈ విజయంపై ఆంత్రా తండ్రి రాజశేఖర్ పాండ్యన్ ఆనందం వ్యక్తం చేశారు. ఆరు దేశాల నుంచి వచ్చిన షూటర్లతో గట్టి పోటీని ఎదుర్కొని తమ కుమార్తె పతకాలు సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ పాండ్యన్ మాట్లాడుతూ, "నా కుమార్తెలలో ఒకరైనా నా ఇష్టమైన షూటింగ్‌ను కెరీర్‌గా ఎంచుకోవాలన్నది నా కల. కేవలం 17 ఏళ్ల ఆంత్రా నా కలను నిజం చేసింది. 12 ఏళ్ల వయసు నుంచే ఆమె షూటింగ్‌లో శిక్షణ తీసుకుంటోంది. భవిష్యత్తులోనూ ఇదే క్రీడలో కొనసాగాలని నిర్ణయించుకుంది" అని తెలిపారు. రాబోయే జాతీయ ఛాంపియన్‌షిప్‌తో పాటు, ఇతర పోటీలకు ఆంత్రా సిద్ధమవుతోందని, 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవం

సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఈసారి అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చారిత్రక 'ఆపరేషన్ పోలో'ను గుర్తుచేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోయిన హైదరాబాద్ సంస్థానాన్ని ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అతి తక్కువ సమయంలోనే 'ఆపరేషన్ పోలో' ద్వారా భారతదేశంలో విలీనం చేశారని సంజయ్ గుర్తుచేశారు. ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' ప్రసంగం అనంతరం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా స్పందించారు. "సెప్టెంబర్‌లో వచ్చే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాం. ఆపరేషన్ పోలోలో పాలుపంచుకున్న వీరులందరినీ స్మరించుకుందాం" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతకుముందు, తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజల స్వేచ్ఛ కోసం సర్దార్ పటేల్ నేతృత్వంలో జరిగిన ఆపరేషన్ పోలోను, సాయుధ బలగాల ధైర్యసాహసాలను కొనియాడారు. "1947 ఆగస్టులో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ ప్రజలు మాత్రం 1948 సెప్టెంబర్ 17 వరకు వేచి చూడాల్సి వచ్చింది. నిజాం, రజాకార్ల అరాచకాలు రోజురోజుకు పెరిగిపోయాయి. త్రివర్ణ పతాకం ఎగరేయడం, 'వందేమాతరం' పలకడం కూడా ప్రాణాల మీదకు తెచ్చేది. పేదలు, మహిళలు తీవ్ర అణచివేతకు గురయ్యారు," అని ప్రధాని నాటి పరిస్థితులను వివరించారు. పరిస్థితి చేయిదాటిపోతోందని గ్రహించిన సర్దార్ పటేల్, ఈ విషయాన్ని తన చేతుల్లోకి తీసుకుని 'ఆపరేషన్ పోలో'కు రూపకల్పన చేశారని మోదీ తెలిపారు. రికార్డు సమయంలో మన సాయుధ దళాలు హైదరాబాద్‌ను నిజాం చెర నుంచి విడిపించి, భారతదేశంలో విలీనం చేశాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ ప్రసంగానికి సంబంధించిన వాయిస్ రికార్డును కూడా ప్రధాని వినిపించారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు ఎంతగానో అభినందిస్తున్నారని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కాగా, సెప్టెంబర్ 17వ తేదీని ఏటా 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా జరపాలని కేంద్ర ప్రభుత్వం గత ఏడాదే నిర్ణయం తీసుకుని, గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

## ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డులు.. తెనాలిలో స్వయంగా అందించిన మంత్రి నాదెండ్ల

గుంటూరు జిల్లాలో 5.85 లక్షల మందికి, ఒక్క తెనాలి నియోజకవర్గంలోనే 83 వేల మందికి ఈ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయని, దీనివల్ల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. పోర్టబులిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని మనోహర్ తెలిపారు. దీపం-2 పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని నిలబెట్టుకుంటున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా పార్టీలకు అతీతంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ దుష్ట ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. రేషన్ పంపిణీకి సంబంధించి ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫోన్ చేయవచ్చని సూచించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ రేషన్ కార్డులను అమలు చేయడం గర్వకారణమన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. రూ.4 వేల పెన్షన్, తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు, అన్నదాత సుఖీభవ ద్వారా రూ.3,175 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. అమరావతి, పోలవరం పనులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఎన్నికల ముందు నందివెలుగు గ్రామానికి రావడానికి రోడ్లు అధ్వానంగా ఉండేవని, ఇప్పుడు తాము వేసిన రోడ్లతో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

## నిజాంను మించిన శ్రీమంతుడు కావాలనేదే కేసీఆర్ కోరిక

మహారాష్ట్ర అభ్యంతరం చెప్పలేదు. 148 మీటర్ల ఎత్తులో కట్టుకోమని మహారాష్ట్ర కూడా చెప్పింది. అయినా వినకుండా ప్రాజెక్టు లొకేషన్‌ను మార్చారు. కేసీఆర్‌కు ధనాశ, దురాశ కలగడం మూలంగానే లొకేషన్ మార్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. లక్ష కోట్లు కొల్లగొట్టాలని ప్రణాళిక వేసుకున్నారు. పొగతాగడం ఆరోగ్యానికి హానికరం అని రాసినట్లే.. ప్రాజెక్టు కడితే హానికరం, నిరుపయోగం అని అధికారులు పదే పదే చెప్పారు. అయినా కూడా వినకుండా దోచుకోవడమే లక్ష్యంగా చేసుకొని కట్టారని అన్నారు. నిజాం ప్రభువు కంటే శ్రీమంతుడు కావాలనేదే కేసీఆర్ కోరిక అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రాణహిత-చేవెళ్లలో నీళ్లు ఉన్నాయని ఉమా భారతి చెప్పారని స్పష్టం చేశారు.

## ఇకనైనా మేల్కొందాం!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ నుంచి దిగు మతులపై 50 శాతం టారిఫ్‌లు విధించడం, భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బగా మారింది. రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకు శిక్షగా ఈ టారిఫ్‌లు విధించారు. మునుపటి 25 శాతం టారిఫ్‌లను రెట్టింపు చేయడం ద్వారా, అమెరికా-భారత్ వాణిజ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతులు సుమారు 87 బిలియన్ డాలర్లు ఉంటుంది. ఇందులో 55 శాతం వరకు ప్రభావితమవుతుందని ఎక్స్‌పోర్టర్ సంఘాలు అంచనా వేస్తున్నాయి.

స్థానిక రిజర్వేషన్లు అమలు చేయడానికి చట్టమే ఆమోదించాలా! ప్రత్యామ్నాయం లేదా?

పలు రంగాలపై తీవ్ర ప్రభావం

ట్రంప్ టారిఫ్‌లు భారత్‌లోని పలు రంగాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా లేబర్-ఇంటెన్సివ్ రంగాలు అత్యంత ఎక్కువగా దెబ్బతింటాయి. టెక్స్‌టైల్స్, అప్పారెల్ రంగాలకు అతి పెద్ద దెబ్బ తగులుతుంది. భారత్ నుంచి అమెరికాకు టెక్స్‌టైల్ ఎగుమతులు సుమారు 12 బిలియన్ డాలర్లు, ఇందులో మిలియన్ల మంది కార్మికులు పని చేస్తున్నారు. టారిఫ్‌లు 5.8 శాతం నుంచి 55.8 శాతానికి పెరగడంతో, కంపెనీలు లాభాలు తగ్గి, కార్మికుల ఉద్యోగాలు కోల్పోవచ్చు. ఉదాహరణకు, తిరుపూర్, బెంగళూరు ప్రాంతాల్లోని చిన్న ఫ్యాక్టరీలు ఇప్పటికే ఆర్డర్లు తగ్గుతున్నాయని రిపోర్టులు చెబుతున్నాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) అంచనాల ప్రకారం, ఈ రంగంలో 5-7 లక్షల ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్నాయి. జెమ్స్ అండ్ జ్యువెలరీ రంగానికి కూడా పెద్ద మొత్తంలో నష్టం జరగనుంది.

# పాక్‌కు సపోర్ట్ చేసిన చైనాతో స్నేహమేంటి

మొదటి పేజి తరువాయి

"ఆపరేషన్ సిందూర్ తరువాత పాక్ నేరుగా భారత్?పై దాడులకు దిగింది. ధీటుగా స్పందించిన భారత్?, పాక్?ను చావుదెబ్బ కొట్టింది. అయితే ఆ సమయంలో చైనా బహిరంగంగా పాకిస్థాన్?కు మద్దతు నిలిచింది. ఆయుధాలతోపాటు సాంకేతిక సహకారాన్ని అందించింది. దీనిని జిన్?పింగ్?తో భేటీ సందర్భంగా మోదీ ప్రస్తావించకపోవడాన్ని జైరాం రమేశ్ తప్పుపట్టారు. "ఆపరేషన్ సిందూర్? సమయంలో పాకిస్థాన్?కు చైనా ఫుల్? సపోర్ట్?గా నిలిచింది. ఈ విషయాన్ని 2025 జులై 4న డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్?, లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్? చాలా స్పష్టంగా చెప్పారు. ఈ అపవిత్ర కూటమిపై ప్రతిస్పందించడానికి బదులుగా, మోదీ సర్కార్? నిశ్శబ్దంగా ఉండిపోయింది. ఇప్పుడు చైనా పర్యటనలో ఉన్న మోదీ, కనీసం దానికి గురించి మాట్లాడలేదు. చైనా దుర్మార్గపు చర్యలను ఖండించాల్సిన మోదీ, అలా చేయకుండా, చిరునవ్వుతో జిన్?పింగ్?తో కరచాలనం చేశారు" అని జైరాం రమేశ్ విమర్శించారు.

### ఆ చైనా ప్రాజెక్టుతో భారత్?కు ఎంతో నష్టం!

"చైనా యార్లుంగ్ త్సాంగ్పో నదిపై భారీ జలవిద్యుత్? ప్రాజెక్టు నిర్మించనున్నట్లు ప్రకటించింది. దీని నిర్మాణం పూర్తయితే భారత ఈశాన్య రాష్ట్రాలపై చాలా దుష్ప్రభావం పడుతుంది. దీనిపై కూడా మోదీ ఒక్క మాట మాట్లాడలేదు. చైనా ఉత్పత్తులు భారత్?లోకి ఎలాంటి నియంత్రణ, అడ్డంకులు లేకుండా వచ్చి పడుతున్నాయి. దీని వల్ల మన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్?ఎంఈ) తీవ్రంగా నష్టపోతున్నాయి. వీటిపైనా మోదీ సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.?

### ఇదేనా దౌత్యం అంటే?- మోదీపై ఆప్? విమర్శలు

మరోవైపు ప్రధాని మోదీ చైనా పర్యటనపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్?) విమర్శలు గుప్పించింది. చైనా ఆక్రమించిన భూమిని తిరిగి భారత్?కు అప్పగించాలని మోదీ కోరాలని డిమాండ్ చేసింది. "రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు అని ప్రధాని మోదీ అన్నారు. ఆ మాటలను నేను మళ్లీ గుర్తు చేయాలని అనుకుంటున్నాను. చైనా గల్వాన్? లోయలో మన సైనికులపై దాడి చేసింది. మన సైనికులను చంపి, మన భూభాగాన్ని స్వాధీనం చేసుకుంది. ఆ భూమి ఇప్పటికీ చైనా ఆధీనంలోనే ఉంది. కానీ మోదీ సర్కార్ దీనిని అంగీకరించడం లేదు. మొదట మోదీ, మన భూమిని మనకు అప్పగించమని చైనాను అడగాలి. కానీ మోదీ అలా చేయడం లేదు. అమెరికాతో కలిసి ఉండలేకపోతున్నాం కనుక, చైనాతో కలిసి ఉండాలని ప్రయత్నిస్తున్నారు. ఇదేనా అంతర్జాతీయ దౌత్యం అంటే?" అని ఢిల్లీ ఆప్? అధ్యక్షుడు? సౌరభ్? భరద్వాజ్? విమర్శించారు.

### పాజిటివ్ డైరెక్షన్‌లో భారత్?- చైనా సంబంధాలు

ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణపై దృష్టి కేంద్రీకరించారు. అందుకే 'పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం ఆధారంగా చైనాతో ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు తీసుకెళ్లడానికి భారత్? కట్టుబడి ఉందని ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్?పింగ్?కు స్పష్టం చేశారు. సరిహద్దు నిర్వహణపై కూడా భారత్, చైనా ప్రత్యేక ప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయం ఉందని మోదీ స్పష్టం చేశారు. గతేడాది కజాన్?లో జరిగిన చర్చల తర్వాత భారత్?, చైనా సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం నెలకొంది అని పేర్కొన్నారు. గల్వాన్ ఘర్షణల తరువాత భారత్?-చైనా ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించడానికి ఇరువురు నేతలు విస్తృత చర్చలు జరిపిన సందర్భంగా ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తరువాత షాంఘై సహకారం సంస్థ (ఎస్?సీఓ)కు చైనా విజయవంతంగా అధ్యక్షత వహించినందుకు జిన్?పింగ్?కు అభినందనలు తెలిపారు.

# సెప్టెంబర్ నెలలోనూ 109 శాతం అత్యధిక వర్షాలు

మొదటి పేజి తరువాయి



అయితే ఈశాన్య భారత్, తూర్పు భారత్, దక్షిణ భారత్, వాయవ్య భారత్‌లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలే పడొచ్చని తెలిపింది. దేశంలోని మిగతా ప్రాంతాల్లో సాధారణ స్థాయిలో, సాధారణాన్ని మించిన స్థాయిలో వానలు పడే అవకాశాలు ఉన్నాయని చెప్పింది. ఆదివారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్రా ఈ వివరాలను వెల్లడించారు. సెప్టెంబరులో ఉత్తరాఖండ్, దక్షిణ హరియ్యాణా, ఢిల్లీ, ఉత్తర రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చన్నారు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్రా. దీనివల్ల ఆకస్మిక వరదలు సంభవించి, కొండచరియలు విరిగిపడి జనజీవనం స్తంభించే ముప్పు ఉంటుందని ఆయన తెలిపారు. చాలావరకు నదుల జన్మస్థానం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోనే ఉందని, భారీ వర్షాల వల్ల ఈ నదులు ఉప్పొంగి సమీపంలోని నగరాలు, పట్టణాల్లో వరదను సృష్టించే ముప్పు ఉందన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని మహానది ఎగువ పరివాహక ప్రాంతానికి భారీ వర్ష సూచన ఉందని మృత్యుంజయ్ మోహపాత్రా చెప్పారు.

### సెప్టెంబరులో టెంపరేచర్స్ ఇలా ఉండొచ్చు

భారత్‌లో 1980 సంవత్సరం నుంచి ఏటా సెప్టెంబరులో కురిసే వర్షపాతం క్రమంగా పెరుగుతోందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్రా తెలిపారు. అయితే 1986, 1991, 2001, 2004, 2010, 2015, 2019 సంవత్సరాల సెప్టెంబరు నెలల్లో తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. సెప్టెంబరులో పశ్చిమ మధ్య భారత్, వాయవ్య భారత్, దక్షిణ భారత్‌లలోని చాలా ప్రాంతాల్లో నెలవారీ సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిలో, సాధారణం కంటే తక్కువ స్థాయిలో ఉండొచ్చని ఆయన తెలిపారు. తూర్పు మధ్య భారత్, తూర్పు భారత్, ఈశాన్య భారత్, వాయవ్య భారత్‌లోని పలు ప్రాంతాలు, పశ్చిమ తీర ప్రాంతాలలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువ స్థాయిల్లో ఉండొచ్చన్నారు.

### భారత్‌లో ఆగస్టులో 268.1 మి.మీ వర్షపాతం

ఆగస్టు నెలలో భారతదేశంలో మొత్తం 268.1 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసిందని ఐఎండీ తెలిపింది. ఇది సాధారణం కంటే 5 శాతం ఎక్కువ. గత 3 నెలల్లో (జూన్ – ఆగస్టు) మన దేశంలో అత్యధికంగా 743.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వ్యవధిలో సాధారణం కంటే 6 శాతం ఎక్కువ వానలు పడ్డాయి.

### దక్షిణ భారత్‌లో గత మూడు నెలల్లో ఇలా

దక్షిణ భారతదేశంలో ఆగస్టు నెలలో ఇప్పటివరకు 250.6 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసిందని ఐఎండీ వెల్లడించింది. సాధారణం కంటే ఇది దాదాపు 31 శాతం ఎక్కువ. 2001 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఏటా ఆగస్టు నెలల్లో దక్షిణాదిలో కురిసిన 3వ అత్యధిక వర్షపాతం ఇదే. 1901 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఆగస్టు నెలల్లో దక్షిణాదిలో కురిసిన 8వ అత్యధిక వర్షపాతం ఇదే. దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ఏడాది జూన్ 1 నుంచి ఆగస్టు 31 మధ్యకాలంలో (గత 3 నెలల్లో) మొత్తం 607.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఏటా ఇదే మూడు నెలల వ్యవధిలో నమోదయ్యే సాధారణ వర్షపాతం (556.2 మిల్లీమీటర్లు) కంటే ఇది దాదాపు 9.3 శాతం ఎక్కువ.

### వాయవ్య భారత్‌లో కుండపోత వర్షాలు

భారత్‌లోని వాయవ్య ప్రాంతంలో ఆగస్టులో 265 మి.మీ వర్షపాతం కురిసిందని ఐఎండీ పేర్కొంది. 2001 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఆగస్టు నెలలో ఈ ప్రాంతంలో కురిసిన అత్యధిక వర్షపాతం ఇది. 1901 తర్వాత ఆగస్టులో కురిసిన 13వ అత్యధిక వర్షపాతం ఇది. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఆగస్టు 31 వరకు ప్రతినెలా వాయవ్య భారత్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతమే నమోదైంది. జూన్‌లో 111 మి.మీ, జులైలో 237.4 మి.మీ, ఆగస్టులో 265 మి.మీ వర్షం కురిసింది. జూన్ 1 నుంచి ఆగస్టు 31 మధ్య మొత్తం 614.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఈ మూడు నెలల వ్యవధిలో వాయవ్య భారత్‌లో సాధారణంగా 484.9 మి.మీ వర్షపాతమే నమోదవుతుంటుంది. అయితే ఈఏడాది మాత్రం 27 శాతం ఎక్కువ వానలు కురవడం గమనార్హం.

ఎక్కువగా ప్రభావితమైంది హిమాలయ రాష్ట్రాలే

వాయవ్య భారత్‌లో భారీ వర్షాల వల్ల హిమాలయ రాష్ట్రాలే ఎక్కువగా ప్రభావితం అయ్యాయని ఐఎండీ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. కుండపోత వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. నదులు పొంగిపొర్లడంతో సాగునీటి ప్రాజెక్టులు నిండిపోయాయి. దీంతో ప్రాజెక్టుల సమీపంలోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు అయ్యాయి. ఫలితంగా అక్కడ నివసించే లక్షలాది మంది నిరాశ్రయులు అయ్యారు. వేల హెక్టార్లలో వ్యవసాయ భూములు నీటమునిగాయి.

# అభ్యర్థుల కోసం మోదీ 'ప్రతిభా సేతు' పోర్టల్

మొదటి పేజి తరువాయి

ఈ పోర్టల్ ద్వారా ఇప్పటికే వందలాది మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### స్వదేశీ వస్తువుల ఉపయోగించాలని మోదీ పిలుపు

అమెరికా సుంకాల వేళ ప్రధాని నరేంద్ర మోదీ స్వదేశీ మంత్రాన్ని ఎత్తుకున్నారు. రానున్న రోజుల్లో వరసుగా పండుగలు ఉండటంతో ప్రతిఒక్కరు స్వదేశీ వస్తువులనే వినియోగించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు జీవిత ప్రయాణంలో వినియోగించే ప్రతీది స్వదేశీగా ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు. 'ఈ సమయంలో దేశం మొత్తం గణేశ్ ఉత్సవాలను జరుపుకుంటోంది. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో మరిన్ని వేడుకలు జరుపుకోనున్నాం. ఈ పండుగల నడుమ స్వదేశీ మంత్రాన్ని మరవద్దు. భారత్‌లో తయారైన వస్తువులనే బహుమతులుగా ఇవ్వండి. దేశంలో ఉత్పత్తి అయిన వస్త్రాలనే ధరించండి. భారత్‌లో తయారైన వస్తువులతోనే ఇళ్లను అలంకరించండి. జీవిత ప్రయాణంలో వినియోగించే ప్రతీది స్వదేశీగా ఉండేటట్టు చూసుకోండి. స్వదేశీ అని గర్వంతో ఎలుగెత్తి చాటండి. ఇదే స్ఫూర్తితో మనం ముందుకెళ్లాలి. మన మంత్రం వోకల్ ఫర్ లోకల్. మన మార్గం ఆత్మనిర్భర్ భారత్. మన లక్ష్యం వికసిత్ భారత్' అని నరేంద్ర మోదీ అన్నారు.



### భారీ వర్షాలు, వరదలపై ఆందోళన

ఇక దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలపై ప్రధాని మోదీ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తులు దేశాన్ని పరీక్షిస్తున్నాయని అన్నారు. పలు రాష్ట్రాల్లో భారీ వరదలు కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అనేక మంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ సైన్యం, ఎన్?డీఆర్ఎఫ్, ఎస్?డీఆర్ఎఫ్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగించారని కొనియాడారు. అలాగే వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ముందుకు దూసుకెళ్తున్న జమ్మూకశ్మీర్

జమ్మూకశ్మీర్‌లో ప్రకృతి విపత్తు సంభవించినా అనేక విషయాల్లో ముందుకు వెళ్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఇటీవల శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో నిర్వహించిన ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ గురించి ప్రస్తావించారు. దేశ్యాప్తంగా 800 మందికి పైగా అథ్లెట్లు ఇందులో పాల్గొన్నారని, పురుషులతో సమానంగా మహిళా అథ్లెట్లు కూడా ఇందులో ప్రతిభ చూపారన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా కశ్మీర్‌లోని పుల్వామాలో తొలి డే అండ్ నైట్ మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. దేశం మార్పువైపు పయనిస్తోందనడానికి ఇవి ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు.

# పచ్చి మిరపకాయలు తింటున్నారా?



పచ్చి మిరపకాయలు కేవలం రుచికి కారంగా మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి ఎ, సి విటమిన్లతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు చర్మాన్ని ఆరోగ్యంగా, కంటి చూపును మెరుగుపరుస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో పచ్చి మిరపకాయలను ఆహారంలో తగిన మోతాదులో చేర్చుకోవడం ద్వారా అద్భుతమైన ప్రయోజనాలను సులభంగా పొందవచ్చంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! యాంటీఆక్సిడెంట్ల : పచ్చి మిరపకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ సమ్మేళనాలు వృద్ధాప్య ఛాయలను తగ్గించి, అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని పేర్కొన్నారు. పచ్చి మిరపకాయలలో ఎ, బి2, బి3, బి6, బి9, సి, ఇ విటమిన్లు ఉంటాయని, విటమిన్ సి అనేది బలమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉండి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్‌ను నుంచి రక్షణ కల్పిస్తుందని అధ్యయనంలో పేర్కొంది. క్యాన్సర్ నివారిణిగా : ఇందులో శక్తివంతమైన సహజ రసాయనాలు ఉంటాయని, ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా శరీరంలోని హానికరమైన కణాల పెరుగుదలను క్యాప్సైసిన్ ఆపుతుందని, కొన్ని రకాల కణాలను నాశనం చేస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. రొమ్ము, కడుపు, పెద్దప్రేగు క్యాన్సర్ కణాలపై ఈ ప్రభావం కనిపించిందని పేర్కొన్నారు.

### ఇలా చేస్తే గుండె జబ్బుల ముప్పు తగ్గుతుందట!

బరువు అదుపులో : పచ్చి మిరపకాయలు జీవక్రియను వేగవంతం చేసి, ఎక్కువ కేలరీలు ఖర్చయ్యేలా చేస్తాయని, ఇందులో ఉండే క్యాప్సైసిన్ అనే సమ్మేళనం కొవ్వును కరిగించడంతో పాటు కొవ్వు నిల్వలు ఏర్పడకుండా నిరోధిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇవి కడుపు నిండిన అనుభూతిని ఎక్కువసేపు కలిగించడం వల్ల అతిగా తినకుండా ఉంటామని, తద్వారా ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి తోడ్పడుతుందని వివరించారు. గుండె ఆరోగ్యానికి : పచ్చి మిరపకాయలు రక్త ప్రసరణను మెరుగుపరచడం, రక్తం గడ్డకట్టడాన్ని నివారించడం, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇవి రక్తనాళాలలోని ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయని, తద్వారా గుండె సమస్యల ప్రమాదం తగ్గుతుందని పేర్కొన్నారు. షుగర్ అదుపులో : కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను నెమ్మదించడంతో పాటు ఇన్సులిన్ ఉపయోగాన్ని మెరుగుపరుస్తుందంటున్నారు. దీనివల్ల శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకుంటుందని, తద్వారా రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుందని పేర్కొన్నారు. మిరపకాయల ద్వారా బరువు తగ్గడం అనేది ఇన్సులిన్ మెరుగైన నియంత్రణ ఫలితంగా కూడా ఉంటుంది. ఇది బరువు నిర్వహణకు మద్దతతో పాటు ఊబకాయం, మధుమేహం, హృదయ సంబంధ రుగ్మతలు వంటి వ్యాధుల చికిత్సకు సానుకూల ప్రభావాలను కలిగి ఉంటుందని %చీఖ్ఆశీఖుశ్రీ అధ్యయనంలో పేర్కొంది. నొప్పిని తగ్గిస్తుంది : పచ్చి మిరపకాయల్లో సహజ యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయని, ఇవి కొన్ని సూక్ష్మజీవుల నుంచి రక్షణ ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇవి సహజ నొప్పినివారిణిలా పనిచేస్తాయని, ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఉపశమనం కలిగించవచ్చని పేర్కొన్నారు. పచ్చి మిరపకాయలను మితంగా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. కానీ, అధికంగా తీసుకుంటే అలర్జీలు లేదా జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తవచ్చని హెచ్చరిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# సంపాదకీయం

## ఎమ్మెల్యేలు వసూల్ రాజాలు

తెలుగునాట.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పలువురు శాసనసభ్యులు వారి ముఖ్యమంత్రులకు కంట్లో నలుసుల్లా తయారవుతున్నారా? ఎం.ఎల్.ఎ. అంటే మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ.. అంటే చట్టసభ సభ్యులు. చట్టసభల్లో చట్టాలు చేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయాల్సిన శాసనసభ్యులే ఇప్పుడు ప్రజలపాలిట సమస్యగా మారుతున్నారు. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కొంత మంది శాసనసభ్యులు లేని అధికారాలను సంక్రమింప జేసుకొని ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు గాలి పీల్చుకోవాలన్నా తమ అనుమతి తప్పనిసరి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. 2004 నుంచి ప్రారంభమైన ఈ ధోరణి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో వెర్రితలలు వేస్తోంది. జగన్మోహన్ రెడ్డి హయాంలో శాసనసభ్యులకు అపరిమిత స్వేచ్ఛను ఇవ్వడంతో వారు ప్రభుత్వ కార్యాలయాలను తమ అజమాయిషీలోకి తెచ్చుకున్నారు. ఇప్పుడు కూటమి ఎమ్మెల్యేలకూ అదే ఆదర్శమైంది. గతానికి భిన్నంగా ఈ జాడ్యం ఇప్పుడు తెలంగాణకు కూడా విస్తరించింది. 2009లో ఎమ్మెల్యేగా ఎన్నికైన లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ మంచినీటి సరఫరా, డ్రైనేజీ వంటి స్థానిక సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన వారిని ఉద్దేశించి, వాటి గురించి స్థానిక ప్రజాప్రతినిధులైన కార్పొరేటర్లకు చెప్పాలని సూచించేవారు. ఇది ప్రజలకు రుచించలేదు. అది వేరే విషయం! 1983కు ముందు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉనికి ఉండేది కాదు. అక్కడి ప్రజా సమస్యలను స్థానిక సంస్థలే పరిష్కరించేవి. అప్పట్లో ఎమ్మెల్యేలు ప్రజలకు పెద్దగా అందుబాటులో ఉండేవారు కారు. ఎమ్మెల్యేలను కలుసుకోగలిగే పరిస్థితి జిల్లా స్థాయిలో కొద్దిమందికే ఉండేది. ఇక మంత్రులు, జిల్లా కలెక్టర్లను కలుసుకోవడం అరుదైన అవకాశంగా ఉండేది. అలా కలుసుకోగలిగిన వారికి పలుకుబడి ఉన్నట్టు పరిగణించేవారు. ఆ తర్వాత ఎన్టీఆర్ హయాంలో ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేశారు. దీంతో ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగక తప్పలేదు. ఫలితంగా ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలను, కుటుంబ పంచాయితీలను పరిష్కరించవలసిందిగా కూడా ఎమ్మెల్యేలను కోరేవారు. మొగుడూ పెళ్లాల పంచాయితీలు తామెందుకు పరిష్కరించాలని ఆ రోజుల్లో ఎమ్మెల్యేలు విసుక్కొనేవారు. హైదరాబాద్‌లో ఉండే తమ ఎమ్మెల్యేలను తెలంగాణ జిల్లాలకు చెందిన ప్రజలు వచ్చి కలుసుకొని బాధలు చెప్పుకొనేవారు. కొంతమందైతే తిరుగు ప్రయాణాలకు చార్జీలు ఇవ్వవలసిందిగా ఎమ్మెల్యేలను కోరేవారు. తమను కలవడానికి వచ్చిన వారికి కాఫీ, టీలు తాగించడంతో పాటు భోజనం, వసతి కూడా ఏర్పాటు చేయవలసి రావడంతో శాసనసభ్యులు ఆర్థికంగా నలిగిపోయేవారు. పెళ్లిళ్లు, చావులకు వెళ్లడం విధిగా మారింది. అదే సమయంలో ఖర్చుల కోసం డబ్బు కూడా డిమాండ్ చేసేవారు. తెలంగాణలో ఇప్పటికీ ఈ పరిస్థితి ఉంది. కొంత కాలం క్రితం ఒక లారీ డ్రైవర్ తమ నియోజకవర్గ ఎమ్మెల్యేకు ఫోన్ చేసి తాను డ్యూటీ మీద దూరంగా ఉన్నాననీ, పురిటి నొప్పులతో బాధపడుతున్న తన భార్యను ఆస్పత్రిలో చేర్పించి ప్రసవం చేయించవలసిందిగా కోరారు. ఇలాంటి విచిత్రమైన అనుభవాలను శాసనసభ్యులు గతంలో పంచుకొనేవారు. ఇదంతా గతం. ఇప్పుడు ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాలకు సామంత రాజులుగా, దండ నాయకులుగా తయారయ్యారు. తెలంగాణలో కూడా ఈ పోకడలు మొదలయ్యాయి. తెలంగాణలో యూరియా కొరత ఇప్పుడు ప్రధాన సమస్యగా ఉంది. రైతులు ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన రామగుండం ఎరువుల కంపెనీ తెలంగాణలో ఉన్నప్పటికీ సాంకేతిక సమస్యలు తలెత్తి ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో యూరియా కొరత మరింత తీవ్రమైంది. ఈ పరిస్థితుల్లో ఎవరైనా ఏమి చేస్తారు? ఎరువుల ఫ్యాక్టరీలో మరమ్మతులను వేగంగా పూర్తిచేయించి ఉత్పత్తి తిరిగి ప్రారంభమయ్యేలా చేస్తారు. కానీ అధికార పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మరమ్మతుల కాంట్రాక్టు పొందిన సంస్థ ప్రతినిధులు తనను కలసి తన సంగతి ఏమిటో తేల్చకపోతే ఎలా అని భీష్మించుకొని కూర్చున్నారు. ఈ వ్యవహారం మంత్రి, ముఖ్యమంత్రి వరకూ వెళ్లింది. దీంతో సంబంధిత శాఖ మంత్రి కల్పించుకొని సదరు ఎమ్మెల్యేను పిలిపించుకొని సర్దిచెప్పారు. ఈ ధోరణికి ఏమనాలి? ఇల్లు తగలబడుతుంటే బొగ్గులు ఏరుకోవడానికి ప్రయత్నించినట్టుగా లేదా? కేసీఆర్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన కూడా తమ పార్టీ ఎమ్మెల్యేలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఈ విషయంలో ఒకరికొకరు ఆదర్శం అయ్యారు. ఫలితంగా తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ఆధిపత్యం పెరిగిపోయింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారం చేయాలన్నా ఎమ్మెల్యే అనుమతి తప్పనిసరి చేశారు. పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ కట్టాలన్నా శాసనసభ్యుడి అనుమతి ఉండాలని నిర్దేశించారు. దీంతో యావత్ అధికార యంత్రాంగం రాజకీయ నాయకుల గుప్పిట్లోకి వెళ్లిపోయింది. ఒకవైపు లేని అధికారాలను అనుభవిస్తూ, మరోవైపు భూ కబ్జాలు, దందాలలో ఎమ్మెల్యేలు మునిగితేలారు. ఫలితంగా 2023 ఎన్నికలకు ముందు భారత రాష్ట్ర సమితికి చెందిన శాసనసభ్యులపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అయినప్పటికీ ఆ ఎన్నికల్లో కేసీఆర్ అభ్యర్థులను మార్చకుండా పాతవాళ్లు అందరికీ టికెట్లు ఇచ్చారు. అప్రతిష్ఠపాలైన శాసనసభ్యులను మార్చి ఉంటే కేసీఆర్ అధికారం కోల్పోయి ఉండేవారు కాదన్న అభిప్రాయం భారత రాష్ట్ర సమితి ముఖ్యులలో ఇప్పటికీ ఉంది.

# ఏనుగుపై తొడగొట్టిన ఎలుక!



భారత్, అమెరికా దేశాల మధ్య సంబంధాలు క్రమంగా క్షీణిస్తున్న దశ అనూహ్యంగా మొదలైంది. ఏనుగు కుంభస్థలంపై ఎలుక పిల్ల ఓ మొట్టికాయ వేసిందట! రెండు దేశాలను ఉద్దేశించి ఓ ఆర్థిక నిపుణుడు చేసిన వ్యాఖ్యానం ఇది. అయితే ఇందులో ఏనుగెవరు? ఎలుకెవరు? గత పాతికేళ్లుగా డాలర్ డ్రీమ్స్‌ను పలవరిస్తూ వస్తున్న మన మిడిల్ క్లాస్ కుటుంబ రావులు ఈ ప్రశ్నకు ఠకీమని సమాధానం చెప్పగలరు. అపారమైన ఆర్థిక %-% సైనిక బలం, అగ్రరాజ్య హోదా ఉన్న అమెరికా ఎలుకెట్లా అవుతుంది? లక్షల సంఖ్యలో మన వంశోద్ధారకుల్ని కూడా ఉద్ధరిస్తున్న అమెరికా దేశం ఏనుగు కాకుండా ఎలుకవుతుందా అనే సందేహం వారికి ఉంటుంది. మరి నూటా నలభై కోట్ల జనాభా, అందులో 90 కోట్ల మంది యువత ఉన్న భారత దేశాన్ని కూడా ఎలుకతో పోల్చడం సాధ్యంకాదు కదా! వాణిజ్య ట్యారిఫ్‌లను ఆయుధాలుగా మార్చుకొని కొంత కాలంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కవ్వింపు చర్యలకు పాల్పడటం, తదనంతర ప్రపంచ పరిణామాల నేపథ్యంలో రిచర్డ్ ఓల్ఫ్ అనే అమెరికన్ ఆర్థికవేత్త చేసిన విశ్లేషణ సంచలనంగా మారింది. భారతదేశంపై ట్రంప్ చేసిన 50 శాతం సుంకాల 'యుద్ధ ప్రకటన'పై ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఈ వ్యాఖ్యానాన్ని విస్తారమైన అర్థంలో చేశారనుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా కలిగే దీని పర్యవసానాలను దృష్టిలో పెట్టుకొని ఏనుగుపై ఎలుక మొట్టికాయ వేసినట్టేనని అన్నారు. ప్రపంచ జనాభాలో నాలుగున్నర శాతం లేని దేశం 95 శాతం ప్రజలను ఆజ్ఞాపించాలని చూసే పెత్తందారీతనం బెడిసి కొడుతుందని ఆయన జోస్యం చెప్పారు. అమెరికా ట్యారిఫ్ కొరడా ప్రయోగం భారత్‌పై ప్రభావం చూపబోదని దాని అర్థం కాదు. తక్షణ ఫలితంగా భారత్ ఇబ్బందికర పరిస్థితుల్ని ఎదుర్కోవలసి వస్తుంది. మొత్తం అంత ర్జాతీయ వాణిజ్యంలో 90 బిలియన్ డాలర్ల పైచిలుకు లోటును భారత్ ఎదుర్కొంటున్నది. ఈ లోటులో సింహభాగం చైనా వాణిజ్యంలోనే! 'మేకిన్ ఇండియా' సత్ఫలితాలిస్తే తప్ప ఈ లోటును అధిగమించడం సాధ్యం కాదు. ఒక్క అమెరికా వాణిజ్యంలోనే భారత్ మిగులు భాగస్వామిగా ఉంటున్నది. అమెరికాకు 87 బిలియన్ డాలర్ల సరుకుల్ని ఎగుమతి చేస్తున్న మన దేశం అక్కడి నుంచి 45 బిలియన్ డాలర్ల కిమ్మత్తు చేసే సరుకుల్ని దిగుమతి చేసుకుంటున్నది. 50 శాతం ట్యారిఫ్ ప్రభావం 70 శాతం వ్యాపారంపై పడుతుందని, ఫలితంగా వెనువెంటనే 20 బిలియన్ డాలర్ల మేరకు నష్టపోతామని ఎగుమతిదార్ల సంస్థలు చెబుతున్నాయి. వేలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోతారు. తిరుపూర్, నోయిడా, సూరత్ వంటి పట్టణాల్లో అప్పుడే ఉద్యోగాల కోత, ఫ్యాక్టరీల మూత మొదలైంది. అమెరికా కొరడా ఝుళిపిస్తుంటే భారత్ చేతులు ముడుచు కొని కూర్చుంటుందా? కూర్చోలేదు కూడా! ఈ మొత్తం వ్యవహారంలో ఇప్పటివరకూ భారత నాయకత్వం పరిణతితో, ప్రాప్తకాలజ్ఞతతో వ్యవహరించిందనే చెప్పాలి. భారత్ %-% పాక్‌ల మధ్య ఏర్పడిన తీవ్ర ఉద్రిక్తతల సందర్భాన్ని ఇక్కడ గుర్తు చేసుకోవాలి. యుద్ధం మొదలుకావడం, రెండు రోజుల్లోనే పాక్‌ను భారత్ దారుణంగా దెబ్బతీయడం, ఆ వెనువెంటనే కాల్పుల విరమణ ప్రకటన రావడం జరిగింది. భారత్ %-% పాక్‌లు ప్రకటించకముందే తన వల్లనే యుద్ధం ఆగిపోయిందని ట్రంప్ ప్రకటించుకున్నారు. దీన్ని భారత్ అధికారికంగా ఖండించ లేదు. ట్రంప్‌కు మోదీ భయపడ్డారని, ఆయన ఆదేశించగానే కాల్పుల విరమణ అమలు చేశారనే ప్రచారం జరిగింది. చాలా మంది నమ్మారు. తదనంతర పరిణామాలను గమనిస్తే అప్పటి అభిప్రాయం కేవలం అపోహ మాత్రమే కావచ్చనిపిస్తున్నది. గతంలో విధించిన 25 శాతం ట్యారిఫ్‌కు అదనంగా మరో 25 శాతం విధించడానికి కారణం తాము ఆంక్షలు విధించిన రష్యా నుంచి భారీఎత్తున చమురు కొనుగోలు చేయడమేనని ఇప్పుడు అమెరికా చెబుతున్నది. అసలు కారణం అది కాదన్న సంగతి అందరికీ తెలుసు. అమెరికాలోని వ్యవసాయ, పాల ఉత్పత్తి రంగాలను చిరకాలంగా భారత మార్కెట్ ఊరిస్తున్నది. అవి భారత్‌లో ప్రవేశించగలిగితే ఇబ్బడిముబ్బడిగా అమెరికా విత్తన కంపెనీలు, పాల ఉత్పత్తుల కంపెనీలు లాభాలు పోగేసుకోగలుగుతాయి. జన్యుమార్పిడి పంటలైన సోయాబీన్, మొక్కజొన్నలను దిగు మతి చేసుకోవాలని అమెరికా భారత్‌ను డిమాండ్ చేస్తున్నది. వ్యవసాయ రంగాన్ని పరాధీనం చేయగలిగే జీఎమ్ పంటలను ఒక విధానంగా భారత ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి. అట్లానే పాల ఉత్పత్తులపై సుంకాలను తగ్గించాలని అమెరికా షరతు పెట్టింది. ఈ షరతు అంగీకరిస్తే దేశవాళీ పాడి పరిశ్రమ లక్ష కోట్లకు పైగా నష్టపోతుందని ఒక అంచనా. పాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న దేశం పాల ఉత్పత్తులను చౌక సుంకాలకు దిగుమతి చేసుకోవడం ఏమిటి? ఇప్పటికీ 40 శాతం మంది ప్రజలు వ్యవసాయ ఆధారిత రంగాలపై ఆధారపడిన దేశం విషతుల్యమైన జీఎమ్ పంటలను దిగుమతి చేసుకో వలసిన అవసరమేమిటి? ట్రంప్ సర్కార్ కోరిన ఈ హిరణ్యాక్ష వరాలకు భారత్ తలాడించలేదు. ఆయన నోబెల్ బహుమతి పిచ్చికి భారత ప్రభుత్వం సహకరించలేదన్న దుగ్ధ కూడా అమెరికా అధ్యక్షుడిని వేధిస్తున్న దట! ట్రంప్ మధ్యవర్తిత్వం వల్లనే కాల్పుల విరమణకు ఒప్పు కున్నామని భారత్ ఒక మాట అధికారికంగా చెబితే తనకు నోబెల్ శాంతి బహుమతి దక్కుతుందని ట్రంప్ ఆశ. భారత్ %-% పాక్ వ్యవహారాల్లో మూడో దేశం జోక్యాన్ని చాలాకాలంగా భారత్ అంగీరించడం లేదు. ఒక దేశాధినేత నోబెల్ పిచ్చిని తీర్చడం కోసం తన దేశ సార్వభౌమాధికారంతో రాజీపడడానికి భారత్ అంగీకరించలేదు. ఇటువంటి రాజీ పట్ల పాక్‌కు ఎటు వంటి అభ్యంతరమూ లేదు. ట్రంప్ కోరుకుంటున్న ప్రకటనను పాక్ మిలిటరీ చీఫ్ అసీఫ్ మునీర్ చేశారు. దాంతో మునీర్‌ను పొగడ్తల్లో ముంచడమే గాక ఆయన్ను వైట్‌హౌస్‌లో భోజనానికి ప్రత్యేకంగా ట్రంప్ ఆహ్వానించారు. ఏకధ్రువ ప్రపంచం నుండి బహుధ్రువ ప్రపంచం వైపు మానవాళి అడుగులు వేస్తున్న కీలకమైన మలుపులో భారతదేశం తన ప్రయోజనాల కోసం అనుసరించవలసిన విదేశీ విధానంపై కేంద్ర సర్కార్‌కు ఇప్పటికే ఒక స్పష్టత ఉన్నది. అంతర్జాతీయ సంబంధాల్లో సిద్ధాంతాల పాత్ర ప్రచ్ఛన్న యుద్ధంతోపాటే కరిగిపోయింది. భౌగోళిక రాజకీయ అవరోధాలున్న సందర్భా ల్లోనూ ఉభయతారకంగా నెగ్గుకురావడానికి అవసరమైన వ్యూహాలకు మన విదేశాంగ విధానం పెద్దపీట వేస్తున్నది. విదేశాంగ మంత్రిగా ఉన్న జైశంకర్ దీర్ఘకాలం పాటు దౌత్యవేత్తగా పనిచేశారు. ఆ అనుభవ సారాన్ని రంగరించి, ప్రభుత్వ ఆలోచనల్ని కూడా కలబోసి 'ది ఇండియా వే' (భారత్ మార్గం : అనిశ్చిత ప్రపంచంలో అనుసరణీయ వ్యూహాలు) అనే పుస్తకాన్ని రాశారు. మారిన అంతర్జాతీయ పరిస్థితుల్లో అనుసరించదగిన వ్యూహాలపై అందులో చర్చించారు. భారత విదేశాంగ విధానం ఇప్పుడీ తాజా పంథాలోనే కొనసాగు తున్నట్టు కనిపిస్తున్నది. ఇంకెంతోకాలం అగ్రరాజ్యంగా అమెరికా మనలేదని, డాలర్ పెత్తనానికి కూడా రోజులు దగ్గరపడినట్టేనని పలువురు ఆర్థిక నిపుణులు జోస్యం చెబుతున్నారు. ట్రంప్ చర్యలు ఈ పరిణామాన్ని వేగవంతం చేయగలవని అంచనా వేస్తున్నారు. అమెరికా నాయకత్వంలోని 'జీ%-%7' దేశాల పాశ్చాత్య కూటమిని ఆర్థిక రంగంలో 'బ్రిక్స్' దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌతాఫ్రికా) ఇప్పటికే అధిగమించడాన్ని ఇందుకు రుజువుగా వారు చూపెడుతున్నారు. వచ్చే ఏడాది 'బ్రిక్స్' కూటమికి భారత్ నాయకత్వం వహించబోతున్నది. భౌగోళిక రాజకీయాలతోపాటు పలు అంశాలపై వైరుధ్యాలున్న రెండు అతిపెద్ద దేశాలను (భారత్ %-% చైనా) వ్యూహాత్మక స్నేహం వైపు నడిపించిన ఘనత ట్రంప్‌దేనని అమెరికన్ నిపుణులే విమర్శి స్తున్నారు. ఇండో %-% పసిఫిక్ ప్రాంతంలో చైనా విస్తర ణను అడ్డుకోవడానికి అమెరికా, ఇండియా, జపాన్, ఆస్ట్రేలియా లతో కలిసి ఏర్పడిన 'క్వాడ్' కూటమి తాజా పరిణామాలతో నిర్వీర్యమైనట్టే!

# మోదీకి పదకొండేండ్ల పరీక్ష



పదకొండేండ్ల నుంచి కేంద్రంలో ప్రధాని మోదీ నేతృత్వంలో దాదాపు బుల్డోజర్‌లా సాగుతూ వచ్చింది బీజేపీ ప్రభుత్వం. కానీ, కమలం సర్కారుకు తీవ్ర సంక్షోభ కాలం మొదలైందని 2025 జూలై చివరి వారం నుంచి దేశంలో జరుగుతున్న పలు పరిణామాలు చెబుతున్నాయి. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించడానికి అనుమతి కోరుతూ ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును జూలై చివర్లో నాటి రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆమోదించడంతో మోదీ సర్కారు నానాటికీ బలహీనమవుతున్నదనే వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఎన్డీయే సర్కారును ఇబ్బందిపెట్టడానికే ఈ నోటీసుకు ధన్‌ఖడ్ ఆమోదముద్ర వేశారనే భావనతో 'బీజేపీ కేంద్ర నాయకత్వం' ఒత్తిడి చేయడం వల్లే ఆయన హఠాత్తుగా 'అనారోగ్య' కారణాలతో రాజీనామా చేశారనే ప్రచారం సర్వత్రా వ్యాపించింది. అన్ని సందర్భాల్లో బీజేపీని, కాషాయ ప్రభుత్వాల విధానాలను గట్టిగా సమర్థించే ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించారు మోదీ. దీంతో ఆయన అందరూ అనుకున్నంత బలవంతుడు కాదని, నిరంతరం 'ఉక్కుపాదం'తో పాలన సాగించడం ఆయన వల్ల కాదని తేలిపోయింది. ఎప్పుడూ హుషారుగా, దూకుడుగా కనిపించే రాజస్థానీ జాట్ నేత ధన్‌ఖడ్ అప్పటి నుంచీ కనిపించకుండా పోవడం అనేక అనుమానాలకు తావిచ్చింది. తమిళనాడు ఎంపీ, వీసీకే నేత తోల్ తిరుమావలన్ ఒక అడుగు ముందుకేసి బీజేపీ సర్కారుపై తీవ్ర ఆరోపణలు చేశారు. 'కేంద్ర సర్కా రు బెదిరించి ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించింది. అంతటితో ఆగకుండా ఆయనను ఇప్పుడు గృహ నిర్బంధంలో ఉంచింది' అని ఆరోపించడం మోదీ ప్రభుత్వంపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తున్నది. లోక్‌దళ్, కాంగ్రెస్ నేపథ్యం ఉన్నా 'హిందుత్వ' సిద్ధాంతాలను బలంగా సమర్థిస్తూ వచ్చిన ధన్‌ఖడ్‌ను అత్యంత అవమానకర రీతిలో ఇంటికి సాగనంపడం ప్రధానిగా మోదీ బలహీనతకు అద్దం పడుతున్నది.ఐదేండ్లు, అంతకన్నా ఎక్కువ జైలు శిక్షపడే అవకాశమున్న నేరారోపణలపై అరెస్టయిన ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రుల నిర్బంధం 30 రోజులు దాటితే, వారు తప్పక రాజీనామా చేయడం లేదా వారిని తొలగించడానికి అవకాశమిచ్చే మూడు బిల్లులను ఇటీవల మోదీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగియడానికి రెండు రోజుల ముందు ఈ బిల్లులను తీసుకురావడం బీజేపీ సర్కారు ఎంతటి సంక్షుభిత మానసిక స్థితిలో ఉందో చెప్పకనే చెప్తున్నది. కోర్టు విచారణ జరిగి, శిక్షలు ఖరారు కాకుండానే నేతలపై కేవలం ఆరోపణల కారణంగా నిర్బంధం గడువు ముగిసిందనే సాకుతో పదవుల నుంచి తొలగించడం అన్యాయమని, న్యాయసూత్రాలకు విరుద్ధమని న్యాయకోవిదులు చెప్తున్నారు. పైకి మాత్రం నిర్బంధంలో ఉన్న ప్రధానికి సైతం 30 రోజుల గడువు దాటితే పదవి నుంచి ఉద్వాసన పలకడం గొప్ప ప్రతిపాదనగా పాలకపక్షం ప్రచారం చేసుకుంటున్నది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు నేరారోపణలపై అరెస్టయి జైళ్లలో ఉన్న నాటి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఝార?ండ్ సీఎం హేమంత్ సొరేన్‌లను దృష్టిలో పెట్టుకొని మోదీ ఈ బిల్లులను తీసుకొచ్చారనేది వేరే చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతానికి ఈ మూడు బి ల్లులను పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపాల ని నిర్ణయించారు. కానీ, ఇంత హడావుడిగా ఈ 'ఉద్వాసన' బిల్లులను రూపొందించడం మోదీ సర్కారు ఎంతటి సంక్షోభంలో ఉందో స్పష్టం చేస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశాన్ని ఒక కుదుపు కుదిపిన అత్యవసర పరిస్థితి ప్రకటనకు 50 ఏండ్లు నిండిన సమయంలోనే దేశం మరోసారి 'ఎమర్జెన్సీ'ని గుర్తుచేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాషాయపక్షం ఏలుబడిలో ఎంతో కాలంగా సాగుతున్న అప్రకటిత ఎమర్జెన్సీ నిజమేననే భావన ఇటు ప్రతిపక్షాల్లో, అటు ప్రజల్లో ఇప్పుడు కలుగుతున్నది. దేశ ప్రథమ ప్రధాని నెహ్రూ మాదిరిగా సుదీర్ఘకాలం ఇండియాను ఉక్కు పిడికిలితో 16 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీని తరచు గుర్తుచేసుకునేలా చేస్తున్నారు 'హిందుత్వ' నేత మోదీ. గొప్ప ప్రజాస్వామికవాదిగా పేరుగాంచిన నెహ్రూ కుమార్తె ఇందిర మాదిరిగానే అత్యంత బలమైన, నియంతృత్వ పోకడలున్న ప్రధానిగా మోదీ పేరుతెచ్చుకున్న విషయం కొత్తదేమీ కాదు. ఆరంభంలో గట్టి ప్రయత్నాలు లేకుండానే 1966లో దేశ ప్రధాని అయిన ఇందిర తన పాలనలో లోటుపాట్లు, ప్రతిపక్షాల సమరశీలత ఫలితంగా 1970ల మధ్య నాటికి భయకంపితులయ్యారు. పదవీగండం భయంతోపాటు, ప్రతిపక్షాలపై విపరీతమైన ద్వేషం పెంచుకున్నారు. కక్ష సాధింపు ధోరణులతో విపక్షాలపై విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష నాయకులందరినీ జైళ్లకు పంపించే ఎమర్జెన్సీని 1975 జూన్ 25న ప్రకటించారు. ఇప్పుడు దేశంలో ప్రతిపక్ష పార్టీలపై మోదీ సర్కారు కూడా ఇందిరాగాంధీ ప్రభుత్వం తరహాలో దూకుడుగా,దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తున్నది. ప్రాంతీయ పక్షాలు ప్రతిపక్షాలుగా బలంగా ఉన్న ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నది. వచ్చే అక్టోబర్‌నవంబర్ మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ (ఎస్ఐఆర్) పేరుతో 65 లక్షలకు పైగా ఓటర్ల పేర్లను తొలగించడం మోదీ సర్కారు కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ద్వారా చేయించిన అత్యంత 'చట్టబద్ధ' అక్రమం. బీహార్‌లో ప్రధాన ప్రతిపక్షం ఆర్జేడీ సహా దేశవ్యాప్తంగా ఉన్న విపక్షాలు ఈ సామూహిక ఓట్ల తొలగింపు చర్యను సుప్రీంకోర్టులో సవాలు చేయడంతో పరిస్థితి కొంత మెరుగైంది. దేశ సర్వోన్నత న్యాయస్థానం సకాలంలో జోక్యం చేసుకుని ఈ 65 లక్షల మంది ఓటర్ల పేర్లు, వారి పేర్ల తొలగింపునకు కారణాలను ప్రకటించాలని ఆదేశించింది. దీంతో భారత ప్రజాస్వామ్యం మోదీ సర్కారు అక్రమాల నుంచి కొంత మేరకు తప్పించుకోగలిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలను ఎన్నికల సంఘం పాటించడం శుభపరిణామం. 2014లో హస్తినలో బీజేపీ సర్కారు అధికారం చేపట్టినప్పటి నుంచీ గత కాంగ్రెస్ ప్రభుత్వాల బాటలోనే ఎన్నికల సంఘాన్ని మరో సీబీఐగా తన పంజరంలోని పక్షిలా మార్చే ప్రయత్నంలో కమలం పార్టీ విజయం సాధించిందని ఇటీవలి పరిణామాలు నిరూపిస్తున్నాయి. ప్రపంచ చరిత్రలో పదకొండు సంవత్సరాల ఉక్కు పాలన తర్వాత అనేక మంది నియంతలు, బలవంతులైన పాలకులు పతనావస్థకు చేరుకున్నారని, ఆ సమయంలో వారు అనేక తప్పులు చేసి అధికారం కోల్పోయారని ప్రసిద్ధ చరిత్రకారుడు, హక్కుల ఉద్యమ నేత, ప్రఖ్యాత జర్నలిస్టు ఆకార్ పటేల్ ఐదు నెలల క్రితం రాసిన ఒక వ్యాసంలో గుర్తుచేశారు. ఇందిరాగాంధీ తన పదకొండు సంవత్సరాల నియంతృత్వ, 'సంక్షేమ' పాలన తర్వాత 1977లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పరాజయం పాలయినట్టే, ప్రపంచవ్యాప్తంగా చాలా మంది పాలకులు దశాబ్దం ఏలుబడి తర్వాత అధికారానికి దూరమయ్యారు. 'చివరికి ప్రతి హీరో ప్రజలకు విసుగుపుట్టించే మనిషిగా తయారవుతాడు' అని 19వ శతాబ్దపు ప్రసిద్ధ అమెరికా ప్రముఖుడు రాల్ఫ్ వాల్డో ఎమర్సన్ చెప్పినట్టు.. ఇప్పటికీ అనేక దేశాల్లో పదేండ్లకు మించి పాలన సాగించిన పలువురు మహా నాయకులు మట్టికరిచే పరిస్థితులు కనిపిస్తూనే ఉన్నాయి. ఆకార్ పటేల్ తన వ్యాసంలో వివరించినట్టు ఫ్రెంచి నియంత నెపోలియన్ తన 11 ఏండ్ల పాలన అనంతరం వాటర్లూ యుద్ధంలో ఓడిపోయి అధికారం కోల్పోయాడు. మహానేత మావో జెడాంగ్ మరణానంతరం 74 సంవత్సరాల వయసులో 1978లో చైనా పాలకుడిగా అధికారపగ్గాలు చేపట్టిన డెంగ్ జియావోపింగ్ కూడా దశాబ్దం దాటాక తియనాన్మెన్ ఊచకోత జరిగిన 1989లో పదవి నుంచి దిగిపోయారు. ప్రస్తుత పాలకుల్లో ప్రముఖులైన తుర్కియే నేత తయ్యిప్ ఎర్డోగన్, రష్యా నేత వ్లాదిమిర్ పుతిన్ దశాబ్దాల పాలన తర్వాత కూడా ఇప్పుడు అధికార పీఠాలపై ఉన్నారు. కానీ, వారు తీవ్ర సంక్షోభాలను ఎదుర్కొంటున్నారు. ఎర్డోగన్ 2003 మార్చిలో ప్రధాని పదవి చేపట్టినప్పటి నుంచీ అధికార పీఠాలపై కొనసాగుతూనే ఉన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ గత పాతికేండ్లుగా అపరిమిత అధికారాలతో దేశాన్ని గుప్పిట్లో పెట్టుకున్నారు. పుతిన్ పాలనా కాలంలో మొదట రష్యాలో జనం తలసరి ఆదాయం విపరీతంగా పెరిగినా, ప్రస్తుతం అది తగ్గిపోతున్నది. ఇక, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ఇండియాలో పదకొండు సంవత్సరాల క్రితం బీజేపీ నేతగా మోదీ ప్రధాని పదవిని చేపట్టి, ఆ తర్వాత వరుసగా రెండుసార్లు అదే పదవిని చేజిక్కించుకున్నారు. మూడోసారి ఎన్నికల్లో (2024) బీజేపీకి గతంలో రెండుసార్లు వచ్చినట్టు లోక్‌సభలో సొంత మెజారిటీ రాలేదు. కానీ, ఆయన సంకీర్ణ సర్కారు ప్రధానిగా గాక మెజారిటీ పార్టీ పాలకుడిగా తన పెత్తందారీ పోకడలను కొనసాగిస్తున్నారు. ఏ మాత్రం అవకాశమొచ్చినా ప్రతిపక్షాలపై విరుచుకుపడుతున్నారు. పదేండ్ల తర్వాత లోక్‌సభలో గుర్తింపు పొందిన ప్రతిపక్షానికి అవసరమైన స్థానాలు పొందిన కాంగ్రెస్ పాలకపక్షానికి దీటైన ప్రత్యామ్నాయంగా ఎదగకపోవడం మోదీకి కొం డంత బలాన్ని ఇస్తున్నది. అయినప్పటికీ పటిష్ఠమైన ప్రాంతీయపక్షాలు ప్రతిపక్షాలుగా ఉన్న బీహా ర్, తెలంగాణ వంటి అనేక రాష్ట్రాల్లో బీజేపీ సర్కా రు అప్రజాస్వామిక, అడ్డగోలు వైఖరితో వ్యవహరిస్తున్నది. ఉపరాష్ట్రపతి రాజీనామా వ్యవహారం, పార్లమెంటులో మూడు 'ఉద్వాసన' బిల్లుల ద్వా రా మోదీ కూడా అనేక మంది ప్రపంచ నేతల మాదిరిగానే సంక్షోభ దశలోకి ప్రవేశించారని భారతీయులు గుర్తిస్తున్నారు. 75 ఏండ్లు నిండిన 'మహానేతలు' పదవుల నుంచి నిష్క్రమించాలన్న బీజేపీ అలిఖిత నిబంధన వచ్చే నెల సెప్టెంబర్‌లో ఏడున్నర దశాబ్దాల జీవితం పూర్తి చేసుకునే మోదీ కి

## ఎస్.ఐ. క్రాంతి కుమార్ చొరవతో హైవే రోడ్ గోతుల పూడిక



అక్షర విజేత జీలుగుమిల్లి. జీలుగుమిల్లి మండలం తాటాకులగూడెం ఆర్టీఓ చెక్పోస్ట్ సమీపంలోని జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాలు, నిర్లక్ష్య మరమ్మతుల కారణంగా రహదారి పరిస్థితి దారుణంగా మారింది. ప్రయాణికులు, ముఖ్యంగా బైక్ సవారీలకు ఈ గుంతలు ప్రమాదకరంగా మారడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ సమస్యపై జీలుగుమిల్లి ఎస్సై వి. కాంతి కుమార్ వెంటనే స్పందించారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు జేసీబీ సహాయంతో రహదారిని చదును చేయించి, గుంతలను పూడ్చేలా చర్యలు తీసుకున్నారు. తక్కువ సమయంలోనే రహదారి సజావుగా మారటంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.ప్రజల సమస్యను తక్షణమే గుర్తించి, పరిష్కారం చూపిన ఎస్సైని స్థానికులు అభినందిస్తున్నారు. ఇలాంటి సమస్యలకు అధికారులు సత్వరమే స్పందిస్తే ప్రజలకు చాలా ఊరట కలుగుతుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## విసా విఘ్నేశ్వరుడి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్న దొంతిరెడ్డి వేమారెడ్డి,ఇతర నాయకులు

**వీసా విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలంపాట**

**31కెజిల లడ్డు ను 3,67,000/- వేల రూపాయలకు పడుకున్న మేకా శ్రవణ్ రెడ్డి,**

**11 కె జి ల లడ్డును 75,000/- వేల రూపాయలకు పడుకున్న కారుమూరి సురేంద్ర రెడ్డి,**

**మనిహారం 1,01,116/- వేల రూపాయలకు పడుకున్న కేసరి శ్రీనివాస్ రెడ్డి**



అక్షర విజేత తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి వైయస్సార్ సెంటర్ రెండవ రోడ్డులో వీసా విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమాల్లో అన్నదాన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజక.వర్గ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్) పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.రాత్రి లడ్డు వేలం పాట జరిగింది. ఈ లడ్డు వేలం పాటలో 31కెజిల లడ్డు ను 3,67,000/- వేల రూపాయలకు మేకా శ్రవణ్ రెడ్డి,11 కె జి ల లడ్డును 75,000/- వేల రూపాయలకు కారుమూరి సురేంద్ర రెడ్డి,పడుకున్నారు. అలాగే మనిహారం 1,01,116/- వేల రూపాయలకు కేసరి శ్రీనివాస్ రెడ్డి పడుకున్నారు.ఈ కార్యక్రమంలో వీసా విగ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు భీమిరెడ్డి శరన్ కుమార్ రెడ్డి, గుంటక నితిన్ రెడ్డి,మేకా అంజిరెడ్డి,బద్దిగం,సుబ్బారెడ్డి,రాజగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక భద్రతను అగ్రగామి ఎల్ఐసి



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): దేశ ప్రజల ఆర్థిక భద్రత, సేవలో 69 సంవత్సరాలుగా జీవిత బీమా సంస్థ ఉందని ఎల్ ఐ సి రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు గరికిపాటి బాపయ్య శర్మ అన్నారు. సెప్టెంబరు 1 బీమా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. గడచిన 69 సంవత్సరాలుగా దేశ ప్రజలకు ఆర్థిక భద్రత, ప్రభుత్వాలకు లక్షల కోట్ల రూపాయలు చేయూత నిస్తూ ప్రభుత్వ రంగ అగ్రగామి ఆర్థిక సంస్థగా జీవిత భీమా సంస్థ అభివృద్ధి చెందిందన్నారు. 69 సంవత్సరాలు పూర్తి చేసుకుని జాతి జనుల సేవలో అగ్ర భాగాన ఎల్. ఐ. సి నిలిచిందన్నారు. 1956 లో రూ 5 కోట్ల పెట్టుబడి తో ప్రారంభించిన ఎల్. ఐ. సి.ఈనాడు 54 లక్షలకోట్ల ఆస్తులతో ప్రపంచ స్థాయి బీమా సంస్థగా ఉందన్నారు. 40 కోట్ల పట్టాదారులకు కొంగు బంగారంగా సేవలందిస్తో %శ్రీ%దని బాపయ్యశర్మ తెలిపారు. బీమా ప్రీమియంపై జి ఎస్. టి. ని తొలగించాలన్నారు., ఎల్.ఐ. సి.ని మరింత పటిష్టంగా అభివృద్ధి చేసి, కాలాను గుణంగా ఉద్యోగుల భర్తీ, మౌలికసదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం మరింతగా ప్రోత్సాహించాలన్నారు. ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ఎల్.ఐ. సి. మరింతగా సేవలు అభివృద్ధి చేస్తుందని ఆకాంక్షించారు.

## మంగళగిరి పట్టణం 1,2 వార్డులో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది.



అక్షర విజేత మంగళగిరి: ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇన్చార్జి వేమారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన ప్రజలను ఇంకా మోసం చేసే పనిలోనే ఉన్నారు చంద్రబాబు నాయుడు ఎప్పుడూ అధికారంలోకి వచ్చిన రైతులను గాలికి వదిలేసి కార్పొరేట్,కంపెనీలకే,దోచిపెడతాడు, వికలాంగుల పెన్షన్ లో కోతలు పెట్టీ ఫ్రీ బస్ అని నాటకం చేస్తున్నాడు. జగన్ గారు ఏదైనా కార్యక్రమం చేపట్టిన దానికి సమాధానం చెప్పలేక వైసీపీ నాయకులను అక్రమ కేసులు పెట్టడం లేదా ఏదో ఒక నింద మోపి ఆ సమస్య ను డైవర్షన్ చేస్తాడు సంక్షేమ పథకాలు అంటే గుర్తుకు వచ్చేవి 2 పేర్లు వైయస్ రాజశేఖర్ రెడ్డి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళగిరి పట్టణ గౌరవ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, మంగళగిరి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మొహిద్దిన్, మంగళగిరి పట్టణ చేనేత విభాగ అధ్యక్షులు పూజల మనోహర్, మంగళగిరి పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు సంకే సునీత, మంగళగిరి పట్టణ ఎస్సీ విభాగా అధ్యక్షులు మాతంగి బాబు, మంగళగిరి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు మాదాల గోపికృష్ణ, మంగళగిరి పట్టణ మైనార్టీ విబాగా అధ్యక్షులు షేక్ మాలక్ బాబు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు షేక్ మహబూ, సీనియర్ నాయకులు ఫిరోజ్, సుబ్బారావు, శంకర్, అందే సుజాత, సంజీవ కుమారి, దేవా మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు భేటీ



అక్షర విజేత జీలుగుమిల్లి: పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు ఆదివారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. భేటీ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రస్తుత ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణ వంటి విషయాలను రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే, పార్టీ బలోపేతానికి సంబంధించిన వ్యూహాలు, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జరుగుతున్న రాజకీయ పరిణామాలపై కూడా ఆత్మీయంగా చర్చించారు.

# దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

**రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు డిమాండ్.**



అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : బద్వేల్ పట్టణమునందు దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు-వైకల్య శాతం తగ్గింపు మరియు ఉచిత బస్సు పాసులకై దివ్యాంగుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం రఫీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వీరశేఖర్ గారు మరియు సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి బాలు హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ ..కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత దివ్యాంగుల పెన్షన్లు పెంచడం సంతోషం కానీ అదే పింఛన్లు భారంగా భావించి రాష్ట్రములో లక్ష్య మందికి పైగా వికలాంగులను తొలగించడం బాధాకరంగా ఉందన్నారు అలాగే వికలాంగుల వైకల్య శాతాన్ని తగ్గించటం సరైనటువంటి పద్ధతి కాదని సదరం సర్టిఫికెట్ల గురించి ఇచ్చిన వైకల్య శాతాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడటం లేదన్నారు గతంలో ఇచ్చిన వైకల్య శాతానికి ఇప్పుడు ఇచ్చిన శాతానికి పూర్తి భిన్నంగా ఉందన్నారు దీని ద్వారా అనేకమంది దివ్యాంగులకు ఉద్యోగాలు, ఉపాధి ఇతర సంక్షేమ పథకాల ఇబ్బందులు ఏర్పడతాయన్నారు.. గత ప్రభుత్వం హయాంలో జరిగిన బోగస్ సర్టిఫికెట్లను మాత్రమే పరిశీలించకుండా 2010 నుండి 2025 వరకు అందరినీ వైకల్య పరీక్షలు నిర్వహించి అనేకమంది నిజమైనటువంటి దివ్యాంగులకు అన్యాయం జరిగిందన్నారు. ఈ



పరిస్థితుల్లో కుటుంబాలలో పెన్షన్ పై ఆధారపడి జీవిస్తున్న అనేకమంది దివ్యాంగులకు అన్యాయం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లే దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళ్లు, కాళ్లు అవయవాలు లేని దివ్యాంగుల పెన్షన్లను తొలగించడం వెనుక రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు... రాష్ట్రంలో ఐదు లక్షల మంది దివ్యాంగులు ఉంటే వారికి పెన్షన్లు ఇవ్వలేనటువంటి దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఇప్పటికే లక్షమంది అనర్హులని వారి కి పెన్షన్లు లేకుండా చేయటం సరైనటువంటి విధానం కాదు అన్నారు. సదరం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ లో జరిగినటువంటి వైకల్యం శాతాలను వైకల్య ప్రభావాన్ని బట్టి నిర్ధారించాలన్నారు. డాక్టర్లు డాక్టర్ల నిర్లక్ష్యానికి దివ్యాంగులు బలైపోతున్నారు ప్రభుత్వం చేసిన తప్పును సమర్థిస్తున్నారు ఇది మంచిది కాదు అన్నారు ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలలో ప్రధానంగా ఇళ్ల స్థలాల విషయంలో దివ్యాంగులకు అన్యాయం జరుగుతుందన్న స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం మంచిదే అందులో దివ్యాంగులను ఉచితంగా ప్రయాణించడం అనేది న్యాయబద్ధమైనటువంటి కోర్కె అన్నారు ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకోకపోతే దివ్యాంగుల పక్షాన నిలబడి పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి బాలు , బద్వేల్ ఏరియా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ రమణ, బద్వేల్ రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్ సిపిఐ నాయకులు పి వెంకటరమణ, పొంగూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం తదనంతరం దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చింతకుంట రఫీ, నాగూర్, కేశవయ్య, రమణయ్య, బాబు, సభ్యులను భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) లోకి కండువాతో ఆహ్వానించడం జరిగింది.

# మంగళగిరి పట్టణం 16,18, 20 వ వార్డుల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది



అక్షర విజేత మంగళగిరి: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఇన్చార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం దాటినా కూడా సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయకుండా మోసపూరిత మాటలు చెబుతూ, పథకాలను అరాకొరగా నెరవేరుస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు, దేశంలోనే కరోనా మహమ్మారి సమయంలో కేంద్ర ప్రభుత్వమే మెచ్చుకునేలా పాలన చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ది మాత్రమే. వైద్య, విద్య రంగాలలో దేశంలోనే మొట్టమొదటి వరుసలో నిలిచిన నాయకుడు మన జగన్మోహన్ రెడ్డి గారు. కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు పథకం కింద 8000 కోట్లు మాత్రమే స్త్రీలకు కేటాయిస్తే, మరి మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు స్త్రీల సంక్షేమం కోసం 19 వేల కోట్లు ఖర్చు చేశారు, 2019 ఎన్నికలకు ముందు నాటికి పింఛన్లు 66.34 లక్షలు. 2025 ఆగస్టులో ఇచ్చిన పింఛన్లు కేవలం 62.19 లక్షలు మాత్రమే అంటే చంద్రబాబు నాయుడు పింఛన్లు 1000 పెంచి దాదాపు నాలుగు లక్షల మందికి పింఛన్లు తీసివేశారు చంద్రబాబు వారి సుపరిపాలన ఇదేనా...? 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు పేరు చెప్తే ఒక్క పథకమైన గుర్తుకు వస్తుందా, సంక్షేమంలో మరి ఆనాడు మహానేత కీ"శే" వైయస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత అంతటి ఘనత మాజీముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి దే.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళగిరి పట్టణ గౌరవ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి గంజి షణ్ముఖ్, మంగళగిరి నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్, మంగళగిరి పట్టణ ఎస్సీ విభాగ అధ్యక్షులు మాతంగి బాబు, మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు సంకే సునీత, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు షేక్ మహబూ, మైనార్టీ నాయకులు %వీణ% ఫిరోజ్, మంగళగిరి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు మాదాల గోపికృష్ణ, మంగళగిరి పట్టణ మైనార్టీ విభాగ అధ్యక్షులు షేక్ మాలక్ బాబు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మా పద్మ, తుమ్మ రాంబాబు, జొన్నాదుల గోవర్ధన్, దీపాల పూర్ణ, తాడిపర్తి మల్లేశ్వరరావు, మురుగుడు సాంబయ్య, దండగిరి కోటేశ్వరరావు, అనుములు నాగేశ్వరరావు, త్రిమూర్తులు, గంజి మురళి, గంజి ఆనంద్, కరుణా మహేష్ మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా రక్షణలో దేశంలోనే శిఖరాగ్ర స్థానంలో విశాఖ నగరం

**రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత**

**పాయకరావుపేటలో బొమ్మల పరిశ్రమకు సన్నాహాలు**

**తద్వారా 25 వేల ఉద్యోగ అవకాశాలు**

**చరిత్రలో నిలిచిపోయేది తెలుగుదేశం పార్టీ ఒక్కటే**

**ఎన్టీ రామారావు ఒక వ్యక్తి కాదు మహా శక్తి**

**స్త్రీ శక్తి సభలో హెూం మంత్రి అనిత**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు**



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : నక్కపల్లి ఆగస్టు 31 : మహిళా రక్షణలో దేశంలోనే శిఖరాగ్ర స్థానంలో విశాఖ నగరం నిలచినట్లు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.నక్కపల్లి మండలం వేంపాడు టోల్ ఫ్లాజా సమీపంలో గల భారతీ కన్వెన్షన్ వద్ద జరిగిన స్త్రీ శక్తి సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆమె నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసిన మహిళల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.కాగా ప్రతి ఒక్క మహిళను ఎంతో ఆప్యాయత, ఆదరణ,ఆత్మాభిమానంతో పలకరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె కూటమి ప్రభుత్వం తాజాగా రాష్ట్రంలో ఆవిష్కరించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం, అనుభవాలు,ఆవశ్యకత ఆద్యంతం ప్రయోజనాల గురించి సహచర సోదరీమణులను అడిగి తెలుసుకున్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై స్త్రీ శక్తి మహిళలంతా ఆనందపరవశ్యులు కావడంతో హెూమ్ మంత్రి అనిత ఫుల్ జోస్ లో మునిగిపోయారు.ఈ సందర్భంగా హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, పాయాకరావుపేటజి నియోజకవర్గంలో బొమ్మల పరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అనుకున్నట్లుగా పరిశ్రమ ఏర్పాటు అయితే 25 వేల మంది మహిళలకుఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.తాను మహిళా పక్షపాతినని నిండు మనసుతో నొక్కి ఒక్కాణించారు.మహిళలంటే తనకు అభిమానులు మాత్రమే కాదు,వారంతా తన అక్కచెల్లిలమ్మలుగా అభివర్ణించారు.చాలా పార్టీలు వస్తుంటాయి, పోతాయి,కానీ చరిత్రలో నిలిచిపోయేది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని అన్నారు.దివంగత మహా నేత ఎన్టీ రామారావు ఒక వ్యక్తి కాదు మహా శక్తి అన్నారు. ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడిగా ఎన్టీఆర్ ఔన్నత్యాన్ని కీర్తించారు.దివంగత తెలుగు ఇంటి ఆడపడుచులని మహానేత ఎన్టీఆర్ ఎంతో ఆప్యాయంగా పలకరించేవారని ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత నెమరువేసుకున్నారు. నేడు మహిళలు రాజకీయాల్లో రాణిస్తున్నారంటే ఎన్టీ రామారావే కారణమన్నారు.మహిళలు సంతోషంగా ఉంటే వ్యవస్థ బాగుంటుందన్నారు.మహిళలు సంపాదిస్తేకుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు అంటేనే ఒక శక్తి అంటూ ఆమె ఉచిత బస్సు మహిళలకు ఎంతో ఉపయోగమన్నారు.ఐదు రూపాయలకే భోజనం పెట్టే అన్నా క్యాంటీన్ లను గత ప్రభుత్వంలో తీసేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామన్నారు.డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని,డ్వాక్రా మహిళలు అనుకుంటే ఎదైనా సాధించగలరన్నారు.మహిళలు వ్యాపారాలు చేయడానికి సబ్సిడీ రుణాలు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు.గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారని విమర్శించారు.ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు.అయినప్పటికీ ఎన్డియే ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు యధావిధిగా అమలు చేస్తున్నామన్నారు.మహిళల రక్షణకు ఎన్డియే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు.దేశంలోనే విశాఖ నగరం మహిళా రక్షణలో మొదటి స్థానంలో ఉందని హెూమ్ మంత్రి అనిత స్పష్టీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం కాశీనాయుడు,పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్, గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, పెట్ల లింగయ్య నాయుడు,నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు రమాకుమారి,నక్కపల్లి మండల మహిళా విభాగ అధ్యక్షురాలు మున్నీషా బీబీపిఎసిఎస్ అధ్యక్షులుకొప్పిశెట్టి బుజ్జి,పాయకరావుపేటజిపట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,టిడిపి సీనియర్ నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు,గొర్రెల రాజు బాబు,మజ్జురి నారాయణరావు, పెదిరెడ్డి పద్మ,కూరందాసు నూకరాజు, గోసల చినతాతారావు,ఏజర్ల వినోద్ రాజు, జానకి శ్రీను సహా అనకాపల్లి డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్,నియోజకవర్గ ప్రత్యేక అధికారిని డాక్టర్ సచిదేవి,జిల్లా మత్స్య శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారిని కె.విజయ, మండల స్త్రీ శిశు సంక్షేమ ప్రాజెక్ట్ అధికారిని శ్రీవిద్య సహా పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జనసేనలోనే కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

**క్రమశిక్షణ, నిబద్ధత చూపిన కార్యకర్తలకు అగ్రస్థానం**


**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**





అక్షర విజేత చిలకలూరిపేట : పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు.. భవిష్యత్తు తరాలకు బలమైన నాయకత్వం అందించే వ్యూహం.. నిరంతరం పార్టీ కోసం పని చేసే వారికి భద్రత జనసేన పార్టీ ద్వారానే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. కార్యకర్తలతో 'సేనతో సేనాని' పేరిట జనసేన పార్టీ ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన బాలాజి ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ సగటు మనిషి కోపం, ఆవేశం, ఆక్రోశాల నుంచి ఉద్భవించిన జనసేన పార్టీ రానున్న రోజుల్లో జాతీయ పార్టీగా ఎదగనున్నదని చెప్పారు. సేనతో సేనాని సభ ద్వారా ప క్రమశిక్షణ, నిబద్ధత చూపిన కార్యకర్తలకు అగ్రస్థానం... రాజకీయాల్లో సిద్ధాంత బలంతోపాటు వాటిని సంపూర్ణంగా నమ్మి అమలు చేసే శక్తి ఉండాలని, అటువంటి శక్తి జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కు ఉంది కాబట్టే ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకోగలిగారని బాలాజి వెల్లడించారు.జనసేన పార్టీ కార్యకర్తలు,వీర మహిళలు పార్టీ కోసం అనేక రకాలుగా శ్రమిస్తూ, అధి నాయకుడు పవన్ కళ్యాణ్ సంకల్పాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని. అటువంటి కార్యకర్తల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత పవన్‌కళ్యాణ్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఒక రాజకీయ పార్టీగా 2020లో బీమా సదుపాయాన్ని తీసుకొచ్చి,వేలాది మంది కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మూడేళ్ల కిందట జనసేన పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు మద్దతుగా నిలిచిన వీరమహిళ గోవిందమ్మను గుర్తించి, సేనతో సేనాని బహిరంగ సభ ప్రారంభ సమయంలో జ్యోతి ప్రజ్వలన చేయించిన తీరు కార్యకర్తలకు జనసేన పార్టీ ఇస్తున్న గుర్తింపుకు నిదర్శనమన్నారు. ఒక పక్క కూటమి ప్రభుత్వంలో ప్రజానాయకుడిగా తన ప్రతిభతో ఎన్నో మంచి కార్యక్రమాలు రూపకల్పన చేయడమే కాకుండా, మరెన్నో నిధులు ప్రధానమంత్రి ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తేవడంలో పవన్‌కళ్యాణ్ సఫలీకృతులైయ్యారని గుర్తు చేశారు. క్రమశిక్షణ, నిబద్ధత చూపిన కార్యకర్తలకు జనసేనలో అగ్రస్థానం ఉంటుందని చెప్పారు. జనసేన భావజాలంతో కార్యకర్తలు బలపడి, భావి భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

# కరీంనగర్ టూ తిరుమల.? తక్కువ ఖర్చుతో నయా టూర్ ప్యాకేజ్ మీ కోసమే..











మీరు కరీంనగర్ నుంచి తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్లాన్ చేస్తున్నారా.? కానీ ఖర్చు విషయంలో వెనకాడుతున్నారా.? అయితే దిగులు పడాల్సిన అవసరం లేదు. మీ కోసం ఇండియన్ రైల్వే కాటరింగ్ అండ్ టూరిజం కార్పోరేషన్ (%×=జుజ%) బడ్జెట్ టూర్ ప్యాకేజ్ ప్రకటించింది. మరి ఆ ప్యాకేజీ వివరాలు ఏంటి.? ఈరోజు మనం తెలుసుకుందాం.. ఐఆర్సిటిసి ప్రకటించిన ప్యాకేజీ పేరు కరీంనగర్ నుండి తిరుపతి. దీని %వాఎ=005వూ%. ఈ టూర్ ప్యాకేజీలో తిరుపతి, శ్రీ కాళహస్తి కవర్ అవుతాయి. అయితే ఈ టూర్ ప్రతి గురువారం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ టూర్ రైలు ద్వారా కొనసాగుతుంది. ఈ యాత్ర మొత్తం 3 రాత్రులు, 4 రోజులు ఉంటుంది.

ఈ టూర్ ప్యాకేజీ తొలిరోజు సాయంత్రం 07:19 గంటలకు కరీంనగర్ రైల్వే స్టేషన్ నుంచి కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో కొనసాగుతుంది. 08:05 గంటలకు పెద్దపల్లి, 09:15 గంటలకు వరంగల్, 11:00 గంటలకు ఖమ్మంలో బోర్డింగ్ పాయింట్స్ ఉన్నాయి.

ఓవర్ నైట్ జర్నీ చేసిన తర్వాత రెండవ రోజు తిరుపతికి ఉదయం 07.50 గంటలకు చేరుకుంటారు. వెంటనే హోటల్‌ల్లో చెక్ ఇన్ అవుతారు. ఫ్రెష్ అయిన తర్వాత, తిరుచానూరు పద్మావతి, శ్రీ కాళహస్తి ఆలయాలు దర్శించుకొని హోటల్‌కు తిరిగి వస్తారు. రాత్రికి తిరుపతిలో బస చేస్తారు.

మూడవ రోజు తెల్లవారుజామున 02:30 గంటలకు హోటల్ నుంచి బయలుదేరి ఉచిత క్యూ దర్శనం కోసం తిరుమలలో దిగుతారు. మధ్యాహ్నం దర్శనం పూర్తయిన తర్వాత హోటల్‌లో చెక్ అవుట్ చేసి సాయంత్రం తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకొని కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో రాత్రి 08:15 గంటలకు రిటర్న్ జర్నీ ఉంటుంది. తర్వాతి రోజు ఉదయం 03:26 గంటలకు ఖమ్మం, 04:41 గంటలకు వరంగల్, 05:55 గంటలకు పెద్దపల్లి, 08:40 గంటలకు కరీంనగర్ చేరుకుంటారు. దీంతో టూర్ పూర్తి అవుతుంది.

ఈ టూర్ ప్యాకేజి స్లీపర్, థర్డ్ ఏసి అందుబాటులో ఉంటాయి. ధరల విషయానికి వస్తే స్టాండర్డ్ (స్లీపర్) సింగిల్ షేరింగ్ కోసం రూ. 12120, ట్విన్ షేరింగ్ అయితే రూ. 9030, ట్రిపుల్ షేరింగ్ రూ. 7250, 5-11 సంవత్సరాలు పిల్లలకు విత్ బెడ్ రూ. 4790, విత్ అవుట్ బెడ్ రూ. 3730గా ఉంది. అలాగే కంఫర్ట్ (థర్డ్ ఏసి)గాను సింగిల్ షేరింగ్ కోసం రూ. 14030, ట్విన్ షేరింగ్ అయితే రూ. 10940, ట్రిపుల్ షేరింగ్ రూ. 9160, 5-11 సంవత్సరాలు పిల్లలకు విత్ బెడ్ రూ. 6700, విత్ అవుట్ బెడ్ రూ. 5640గా నిర్ణయించారు.

# పాము కాటు వేస్తే పోరపాటున కూడా ఇలా చేయవద్దు.. ప్రాణాలు పోవచ్చు సుమా..



వర్షాకాలంలో పాములు తమ పుట్టల నుంచి బయటకు వచ్చి.. ఆశ్రయం కోసం పిలవని అతిథులుగా ఇంటిలోకి కూడా చేరుకుంటాయి. ముఖ్యంగా గ్రామీణప్రాంతం వారు ఈ సీజన్ లో పాములతో సహవాసం చేయాల్సిందే. ఒకొక్కసారి పాములు కాటు వేస్తాయి. అయితే ఇలా విషపూరితమైన పాము కాటు వేసిన తర్వాత ప్రతి నిమిషం విలువైనదని గుర్తుంచుకోవాలి. వెంటనే ప్రాథమిక చికిత్స అందించడం వలన ప్రాణాలను కాపాడవచ్చు. వంటింటి చిట్కాలను పాటిస్తూ ఆస్పత్రికి తీసుకెళ్లడంలో ఆలస్యం చేయవద్దు లేదా సమయాన్ని వృధా చేయవద్దు. సరైన సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు. వర్షాకాలంలో ముఖ్యంగా పచ్చదనం ఎక్కువగా ఉండే గ్రామీణ, కొండ ప్రాంతాలలో పాము కాటు కేసులు పెరుగుతాయి. భారతదేశంలో పాము కాటు తీవ్రమైన ప్రజారోగ్య సమస్య. %ఔనూ% నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 4.5 నుంచి 5.4 మిలియన్ల మంది పాములు కాటుకు గురవుతున్నారు. వీటిలో 1.8 నుంచి 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఈ మరణాలు విషపూరితమైన పాముల కాటు ప్రభావం వల్ల సంభవిస్తున్నాయి. ప్రపంచంలోనే పాము కాటు వలన భారతదేశంలో అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయి. భారతదేశంలో పాము కాటు కారణంగా ఏటా దాదాపు 1.2 మిలియన్ల మంది మరణిస్తున్నారు. అంటే ప్రతి సంవత్సరం దాదాపు 58,000 మరణాలు నమోదవుతున్నాయి. భారత్ సీరమ్స్ అండ్ వ్యాక్సిన్స్ లిమిటెడ్, మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్ ప్రకారం.. భారతదేశంలో 90 శాతం మందిని నాలుగు రకాల పాములే కాటు వేస్తున్నాయి. అంటే కట్లపాము, నాగుపాము, ఇండియన్ కోబ్రా, రస్సెల్స్ వైపర్ వంటి పాములు కాటు వేస్తున్నాయి. ఈ రోజు పాము కరిస్తే తక్షణం ఎలా చికిత్స అందించాలో తెలుసుకుందాం..

### పాము కాటు వేస్తే ఏమి చేయాలంటే

పాము విషం శరీరంలోని అనేక భాగాలను దెబ్బతీస్తుంది. ఇది రక్తస్రావం, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం, గుండెపోటు, కండరాల విచ్ఛిన్నం, మరణానికి కూడా కారణమవుతుంది. అటువంటి పరిస్థితిలో పాము కరచిన వెంటనే బాధితుడిని సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లడం చాలా ముఖ్యం. వెంటనే యాంటీ-వెనమ్ ఇవ్వాలి. శరీరంలోని విషం ప్రభావాన్ని తగ్గించి ప్రాణాలను కాపాడుతుంది. ఈ చికిత్స సురక్షితమైనది. పాము కాటు వేసినప్పుడు వంటింటి చిట్కాలను అనుసరిస్తూ బాధితుడికి ఆస్పత్రికి తీసుకుని వెళ్లడం ఆలస్యం చేస్తే.. అతని పరిస్థితి దిగజారి ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంది.

### పాము కాటుకు ప్రథమ చికిత్స

పాము కాటు వేసిన వెంటనే ఏమి చేయాలంటే.. ముందు భయపడవద్దు. ప్రశాంతంగా ఉండాలి. శరీర కదలికలను తగ్గించాలి. ఎందుకంటే శరీరం కదులుతూ ఉంటే విషం శారీరం అంతా వ్యాపిస్తుంది. బాధితుల శరీరం మీద ఉన్న నగలు లేదా బిగుతుగా ఉండే దుస్తులు ధరిస్తే.. వాటిని వెంటనే తీసివేయండి. పాము కాటు వేసిన భాగాన్ని కిందకు వేలదీయండి. రోగిని ఎడమ వైపుకు పడుకోబెట్టి.. కుడి కాలును వంచి.. తలను చేతితో ఆసరాగా ఉంచాలి. వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్ళండి.

### పాము కాటు తర్వాత పొరపాటున కూడా ఈ పనులు చేయవద్దు

కాటు వేసినప్పుడు కల్గిన గాయాన్ని కడగకండి. కరిచిన భాగంపై గట్టిగా కట్టు కట్టకండి. మంచు లేదా చల్లని వస్తువులను పూయకండి. గాయాన్ని కోయకండి లేదా విషం నోటితో పీల్చకండి. మద్యం లేదా కెఫిన్ ఉన్న వస్తువులను తినకండి. సొంతంగా మందులు తీసుకోకండి. ఎక్కువగా నడవడం లేదా పరిగెత్తడం మానుకోండి. పామును చంపడానికి లేదా పట్టుకోవడానికి ప్రయత్నించకండి. వంటింటి చిట్కాలపై ఆధారపడకండి.

### ఏ విషయాలను గుర్తుంచుకోవాలంటే

గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా పాము కాటు కేసులు నమోదు అవుతాయి. దాదాపు 60-80% కేసులలో పాములు పాదాల మీద లేదా చీలమండలపై కాటు వేస్తాయి. పొలాల్లో పనిచేసేటప్పుడు ఎల్లప్పుడూ బూట్లు ధరించండి. ఇళ్లలో దీపాలు వెలిగించండి. పాములు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచండి. వర్షాకాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోండి.

## వీకెండ్ టూర్ ప్లాన్ చేస్తున్నారా..? హైదరాబాద్ నుండి వన్ డే ట్రిప్..

# ఈ టూర్‌తో బోలెడంతా ఆరోగ్యం మీ సొంతం..!









అనంతగిరి హిల్స్.. హైదరాబాద్‌కు అతి చేరువలో ఉన్న అత్యంత అందమైన కొండ ప్రాంతాల్లో ఇది ఒకటి. ఈ ప్రదేశం దట్టమైన అడవులు, జలపాతాలు, కాఫీ తోటలు, పచ్చని లోయలతో నిండి ఉంటుంది. నగర జీవన హడావిడి నుండి దూరంగా, ప్రకృతి సౌందర్యంలో మునిగిపోవాలనుకునే వారికి అనువైన గమ్యస్థానం. హైదరాబాద్‌కు చాలా దగ్గర ఉంటుంది. కాబట్టి..రోడ్డు మార్గంలో వెళితే సుమారు 2-2.5 గంటల ప్రయాణంలో ఇక్కడికి చేరుకోవచ్చు. ఒక్క రోజులో ఈ ట్రిప్ ఎంజాయ్ చేసి రావొచ్చు. వికారాబాద్ జిల్లాలోని ఈ అనంతగిరి కొండలు దట్టమైన అడవులు, కొండలతో నిండి ఉంటుంది. ఇక్కడ ట్రెక్కింగ్ చేయడానికి చాలా అనుకూలమైన ప్రదేశాలు ఉన్నాయి. అనంత పద్మనాభ స్వామి ఆలయం నుండి కొండ శిఖరం వరకు ట్రెక్కింగ్ చేయడం ప్రతి ఒక్కరికీ మర్చిపోలేని అనుభూతినిస్తుంది. . ఈ ట్రెక్కింగ్ సమయంలో.. మీరు పురాతన గుహలు, చిన్న చిన్న జలపాతాలు, సుందరమైన దృశ్యాలు కనువిందు చేస్తాయి. అందమైన అనంతగిరి కొండల్లో ఆధ్యాత్మికతకు నిలయమైన పద్మనాభ ఆలయం కూడా ఉంటుంది. ఎటుచూసిన పచ్చటి ఔషధ మొక్కలు మంచి సువాసనను వెదజల్లుతుంటాయి. అందుకే సీజన్ ఏదైనా సరే.. వేలాది మంది పర్యాటకులు అనంతగిరి అందాలను చూసేందుకు ఇక్కడకు వస్తుంటారు. మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ప్రసాదిస్తున్నాయి.

అనంతగిరి హిల్స్‌లో చిన్న చిన్న జలపాతాలు, వ్యూ పాయింట్లు కూడా ఉన్నాయి. ఇక్కడి వచ్చే పర్యాటకులకు ఫోటోలు తీసుకునేందుకు అద్భుతమైన ప్రదేశాలు. ఇక సూర్యాస్తమయ దృశ్యాలు ఇక్కడ నుండి చూడటానికి అద్భుతంగా ఉంటాయి. అనంతగిరి కొండలపై మానవాళికి ఉపయోగపడే ఎన్నో రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు సహజ సిద్ధంగా పెరుగుతున్నాయి. వీటి సంరక్షణకు ఫారెస్టు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంతగిరికి వచ్చే దారిలో 1200 ఎకరాల విస్తీర్ణంలో ఔషధ వనాన్ని నిర్మించారు. సుమారు 30 రకాల ఔషధ మొక్కలను అక్కడ ప్రత్యేకించి నాటారు. ఇకపోతే, అనంతగిరి హిల్స్‌కు హైదరాబాద్ నుండి 163 రోడ్డు మార్గం ద్వారా సులభంగా చేరుకోవచ్చు. రోడ్డు ఇరుపక్కలా పచ్చని పొలాలు, చిన్న గ్రామాలు, కొండల మధ్య గుండా వెళుతుంది.

## అబ్బ.. కారంగా ఉంటాయని దూరం పెట్టేరు..
## ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. అవును పచ్చి మిరపకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిరపకాయల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి బరువు తగ్గడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి.. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడాని సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి పచ్చి మిరపకాయ పేరు వింటేనే.. చాలా మంది భయపడతారు.. దీని మంట నషాళానికి ఎక్కుతుంది. ఎందుకంటే కారంగా ఉండటం వల్ల దానికి చాలా మంది దూరంగా ఉంటారు. అయితే.. దాని పోషక విలువలు గురించి తెలిస్తే.. అస్సలు వదిలిపెట్టరని.. మీరు అనుకున్నదానికంటే ఎక్కువగా ఉంటాయని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. పచ్చి మిరపకాయ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

### పచ్చి మిరపకాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది అందం పెరుగుతుంది: పచ్చి మిరపకాయలు విటమిన్ సి గొప్ప వనరుగా పరిగణిస్తారు. దీనితో పాటు ఇందులో బీటా-కెరోటిన్ కూడా ఉంటుంది.. ఈ రెండు పోషకాలు మన చర్మానికి మేలు చేస్తాయి. ఇది చర్మం మెరుపు, బిగుతు, మెరుగైన ఆకృతిని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఐరన్ సమృద్ధిగా ఉంటుంది: పచ్చి మిరపకాయలలో కూడా చాలా ఐరన్ ఉంటుంది. ఇది మన శరీరంలో రక్త ప్రసరణను పెంచడానికి చాలా ముఖ్యమైనది. దీని కారణంగా, మన శరీరానికి శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది.. దీంతో మీరు ఎలాంటి అలసటను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.. ఇనుము మన చర్మానికి కూడా మేలు చేస్తుంది.. ఇంకా బ్రెయిన్ ను చురుకుగా ఉంచుతుంది.. శరీర ఉష్ణోగ్రత నియంత్రించబడుతుంది: పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం కనిపిస్తుంది. ఇది మెదడులోని హైపోథాలమస్ శీతలీకరణ కేంద్రాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుతుంది. భారతదేశం వంటి వేడి దేశాల ప్రజలకు పచ్చి మిరపకాయలను నమలడం ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు నిపుణులు.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: పచ్చి మిరపకాయల్లో విటమిన్ సి ఉండటం వల్ల, ఇది మన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇంకా ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. ఇన్ఫెక్షన్ కారణంగా జలుబు %-% దగ్గుతో బాధపడేవారికి, పచ్చి మిరపకాయలు దివ్యౌషధం కంటే తక్కువ కాదు.. ఎందుకంటే ఇది శ్లేష్మాన్ని పలుచన చేస్తుంది.

## డయాబెటిస్ రోగులకు అలర్ట్.. ఇలాంటి
## తప్పులు చేశారో షుగర్ అస్సలు కంట్రోల్ కాదు..




డయాబెటిన్ అనేది ఒక వ్యాధి.. దీనిని సకాలంలో నియంత్రించకపోతే శరీరంలోని అనేక భాగాలు నెమ్మదిగా దెబ్బ తింటాయి. దీనికి కారణం కేవలం వ్యాధి మాత్రమే కాదు, మనం రోజూ చేసే కొన్ని చిన్న చిన్న తప్పులు.. వీటిని మనం తరచూ విస్మరించడం వల్ల మరింత ప్రమాదంలో పడతామని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. ప్రస్తుత కాలంలో మధుమేహం కేసులు భారీగా పెరుగుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో జీవనశైలి, మనం తీసుకునే ఆహారం పై దృష్టిసారించడం మంచిది.. దీంతో రక్తంలో చక్కెర శాతాన్ని అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు వైద్యనిపుణులు.. అయితే.. డయాబెటిస్ రోగులకు అతిపెద్ద సవాలు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవడం.. తరచుగా ప్రజలు మందులు తీసుకుంటారు.. వారి ఆహారంపై కూడా శ్రద్ధ చూపుతారు.. కానీ ఇప్పటికీ వారి చక్కెర స్థాయి కొన్నిసార్లు అమాంతం పెరుగుతుంది.. కొన్నిసార్లు అకస్మాత్తుగా తగ్గుతుంది. ఈ పరిస్థితి.. చికిత్స లేకపోవడం వల్ల మాత్రమే కాదు, జీవనశైలి, అలవాట్లలో కొన్ని చిన్న తప్పుల వల్ల వస్తుంది. రక్తంలో చక్కెర ఎందుకు అదుపులో ఉండదు.. ఇది ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర నియంత్రణలో లేకపోతే, ఔషధం మార్చడం ఒక్కటే పరిష్కారం కాదు. మీ జీవనశైలి, ఆహారం, ఒత్తిడి స్థాయి %-% కార్యాచరణపై శ్రద్ధ చూపడం ముఖ్యం. ఈ సాధారణ తప్పులను నివారించడం ద్వారా, మీరు చక్కెర స్థాయిని నియంత్రించడమే కాకుండా, మధుమేహం సమస్యల నుండి కూడా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. మీరు రక్తంలో చక్కెరను నియంత్రించడానికి కూడా ప్రయత్నిస్తుంటే, ఈ సాధారణ తప్పులను నివారించడం చాలా ముఖ్యం..

### సక్రమంగా తినకపోవడం ఆహార ప్రణాళికను పాటించకపోవడం

మధుమేహంలో సమయానికి, సమతుల్య పద్ధతిలో తినడం చాలా ముఖ్యం. చాలా మంది మందులపై ఆధారపడతారు.. దీంతో ఏదైనా తినవచ్చని అనుకుంటారు.. కానీ ఇది అతిపెద్ద తప్పు. కొన్నిసార్లు ఎక్కువసేపు ఆకలితో ఉండటం లేదా ఒకేసారి ఎక్కువగా తినడం రెండూ రక్తంలో చక్కెరను పెంచుతాయి. తెల్ల రొట్టె, బియ్యం, స్వీట్లు, ప్యాక్ చేసిన ఆహారాన్ని నివారించండి.

### వ్యాయామం లేకపోవడం లేదా చాలా తక్కువ కదలికలు

రక్తంలో చక్కెర నియంత్రణలో శారీరక శ్రమ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు రోజంతా కూర్చుని ఎటువంటి వ్యాయామం చేయకుండా ఉంటే, శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వం తగ్గుతుంది. ప్రతిరోజూ 30 నిమిషాల నడక, యోగా లేదా తేలికపాటి వ్యాయామం కూడా చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

### మందులు సకాలంలో తీసుకోకపోవడం లేదా వాటిని మీరే మార్చుకోకపోవడం

చాలా మంది వైద్యుడిని సంప్రదించకుండానే ఔషధం తీసుకోవడం లేదా మోతాదు పెంచడం లేదా తగ్గించడం మర్చిపోతారు. ఇది అకస్మాత్తుగా చక్కెర స్థాయిని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. కొన్నిసార్లు ఇంటి నివారణల కోసం ప్రజలు ఔషధం తీసుకోవడం మానేస్తారు.. ఇది ప్రమాదకరం కావచ్చు.

### నిద్ర లేకపోవడం ఎక్కువ ఒత్తిడికి గురికావడం

మానసిక ఒత్తిడి నిద్ర లేకపోవడం వల్ల మధుమేహం మరింత తీవ్రమవుతుంది. మీరు ఒత్తిడికి గురైనప్పుడు, శరీరంలో కార్టిసాల్ హార్మోన్ పెరుగుతుంది. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుంది. ప్రతిరోజూ 7-8 గంటల నిద్ర, ధ్యానం వంటి పద్ధతులు ఒత్తిడిని తగ్గిస్తాయి.

### రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పర్యవేక్షించకపోవడం

మీరు డయాబెటిక్ రోగి అయితే, వారానికి కనీసం 2-3 సార్లు మీ చక్కెర స్థాయిని తనిఖీ చేసుకోవడం ముఖ్యం. చాలా సార్లు ప్రజలు ఏవైనా లక్షణాలు కనిపించే వరకు వారి రక్తంలో చక్కెరను తనిఖీ చేసుకోరు. కానీ ఎటువంటి లక్షణాలు లేకుండా కూడా రక్తంలో చక్కెర ఎక్కువగా లేదా తక్కువగా ఉండవచ్చు.. కావున ఎప్పటికీ తనఖీలను మర్చిపోవద్దు..

### తగినంత నీరు తాగకపోవడం అధిక చక్కెర పానీయాలు తీసుకోవడం

తక్కువ నీరు త్రాగడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది. రక్తంలో గ్లూకోజ్ పరిమాణం పెరుగుతుంది. అలాగే, చాలా మంది పండ్ల రసాలు ఆరోగ్యకరమైనవని భావించి తాగుతారు.. అయితే వాటిలో అధిక మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది.. ఇది చక్కెర స్థాయిని పెంచుతుంది.

### డాక్టర్ నుండి క్రమం తప్పకుండా ఫాలో-అప్ తీసుకోకపోవడం..

మీరు చాలా కాలంగా డయాబెటిక్ రోగి అయితే,

అక్షర విజేత

సోమవారం- 01 - సెప్టెంబర్- 2025

# వీఆర్ హైస్కూల్ ఓ అద్భుతం..

# రాష్ట్ర సలహాదారు సతీష్ రెడ్డి హర్షం

**మంత్రి నారాయణ కలెక్టర్ ఆనంద్ తో కలిసి విఆర్సీని**

**సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్ర సతీష్ రెడ్డి**

**మంత్రి నారాయణ ప్రత్యేక కృషితోనే విఆర్ హై స్కూల్ కు పూర్వ వైభవం**




నెల్లూరు : నెల్లూరు చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో %ఐ=% హై స్కూల్లో చూస్తే అద్భుతంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జాతీయ భద్రతా సలహా మండలి సభ్యులు గుండ్ర సతీష్ రెడ్డి తెలిపారు..నెల్లూరు నగరంలోని విఆర్ హైస్కూల్ను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్ కలిసి ఆయన హైస్కూల్ ని సందర్శించారు.. మంత్రి నారాయణ ఎంతో అద్భుతంగా విఆర్ హైస్కూల్ను రూపురేఖలు మార్చేశారని తెలిపారు.. పాఠశాలను చూసి ఇంతలా ఉంటుందని ఊహించలేదన్నారు.. కార్పొరేట్ వసతులతో పెద్ద విద్యార్థులకు డిజిటల్ విద్యను బోధిస్తున్నట్లు వారు తెలిపారు.. ఇక్కడ చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు మంత్రి నారాయణ గారు దత్తత తీసుకోవడం ఎంతోమందికి స్ఫూర్తి దాయకమని తెలిపారు.. మంత్రి నారాయణ గారు ఒక విజన్ ఉన్న నాయకుడన్నారు... మంత్రి నారాయణ స్ఫూర్తితో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చిన్నారులను దత్తత తీసుకోవాలని తెలిపారు.. వి ఆర్ హై స్కూల్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.. మంత్రి నారాయణ గారు ప్రత్యేక కృషితోనే విఆర్ హైస్కూల్ కు పూర్వ వైభవం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు..ఈకార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్ ,డీఈఓ బాలాజీరావు ,వీఆర్ హై స్కూల్ హెడ్ మాస్టర్ వెంకట్రావు ,సిబ్బంది ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి పాల్గొన్నారు .

# సమాజంలో అత్యుత్తమ రంగాల్లో

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రధానమైనది.

**నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది.**

**పదవీ విరమణ కార్యక్రమంలో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి**



పుట్టపర్తి : సమాజంలో అత్యున్నతమైన రంగాలలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రధానమైనదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం పెడబల్లి ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు దాసరి వెంకటేశు కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ దాదాపు 36 సంవత్సరాలు పాటు ఎంతో అంకితభావంతో విద్యారంగం లో సేవలో అందించిన దాసరి వెంకటేష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో రాణించడం ఎంతో అదృష్టం అన్నారు. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. సమాజం మంచి మార్గంలో నడిపించే శక్తి సమస్యలు ప్రతి ఉపాధ్యాయునికి ఉందని అదే మార్గంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు పాత్రను పోషించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండలం ఉపాధ్యాయులు కూటమి పార్టీల నాయకులు విజయ్ కుమార్ శ్రీరాం నాయక్ బొమ్మయ్య శ్రీరామ్ రెడ్డి నాగరాజు పుల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న అర్హులైన

# వారందరికీ పెన్షన్లు పంపిణీ చేయండి

## శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పుట్టపర్తి, : అర్హులైన వారందరికీ సెప్టెంబర్ 1న పెన్షన్లు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ఆగస్టు నెలకు గాను 2,64,384 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.115.68 కోట్లు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పంపిణీ రేపటి నుండి రెండు రోజులపాటు 544 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో జరగనుంది అని వివరించారు.వివిధ కారణాల వలన అర్హత కోల్పోయిన 7,163 మందికి నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అనర్హులైన వారందరికీ ప్రభుత్వం మండల పరిషత్ అభివృద్ధి అధికారి / మునిసిపల్ కమిషనర్ వారి లాగిన్ ద్వారా ఆగస్టు 31వ తేదీ వరకు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు.అప్పీల్ చేసిన వారందరికీ సెప్టెంబర్ 1 మరియు 2 తేదీలలో యథాతథంగా పెన్షన్లు పంపిణీ చేయబడతాయన్నారు. అలాగే అప్పీల్ చేసుకున్నవారు తప్పనిసరిగా సెప్టెంబర్ నెలలో నిర్వహించబడే రీ-అసెస్మెంట్ క్యాంపులకు హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. సమీప జిల్లా ఆసుపత్రి/ఏరియా ఆసుపత్రిలో వైద్యులచే పునఃపరిశీలన జరిపించుకోవాలి. అందులో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత ధృవీకరించబడినవారు వికలాంగుల పెన్షన్ పొందడానికి అర్హులవుతారని కలెక్టర్ వెల్లడించారు.మండల/మున్సిపల్ ప్రత్యేకాధికారులు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సమగ్రంగా పర్యవేక్షించి, ప్రతి అర్హుడికి పింఛను అందేలా చర్యలు తీసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

# ఘనంగా మంత్రి ఆధ్వర్యంలో నిమజ్జనం .

**ఘనంగా ధర్మవరం చెరువులో విగ్రహాల నిమజ్జనం.**

**మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో%-%**

**ధర్మవరం పట్టణంలో గణపతి నిమజ్జన కార్యక్రమం విజయవంతం.**

**ప్రజల సౌకర్యార్థం భారీ క్రేన్ల ఏర్పాటుచేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్.**

**మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు.**



ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలో ఆదివారం నిర్వహించిన గణపతి నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది. పట్టణ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అన్ని విధాలా సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేయగా, అధికారులు వాటిని సమర్ధవంతంగా అమలు చేశారు. ప్రజల సౌకర్యార్థం మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచనల మేరకు విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేయడానికి రెండు భారీ క్రేన్లను ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, వీధుల్లో ఎలాంటి అంతరాయం లేకుండా నిమజ్జనాలు సజావుగా జరగడానికి తగిన భద్రతా చర్యలు చేపట్టారు. పోలీసు శాఖతో పాటు మున్సిపల్, వైద్య, విద్యుత్తు, అగ్నిమాపక తదితర శాఖల అధికారులను సమన్వయం చేసి నిమజ్జన సమయంలో ఎటువంటి సమస్య తలెత్తకుండా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు నిమజ్జన కార్యక్రమంలో ప్రారంభం నుండి ముగింపు వరకు సక్రియంగా పాల్గొన్నారు. విగ్రహాల ఊరేగింపు నుంచి చెరువు వద్ద నిమజ్జనం వరకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నిరంతరం పర్యవేక్షణ నిర్వహించారు. ఏ చిన్న సమస్య తలెత్తినా సంబంధిత శాఖ అధికారులతో వెంటనే చర్చించి తక్షణ చర్యలు తీసుకోవడంతో భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించబడ్డాయి.



ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..... నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగడానికి అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేశాం. పోలీసు, మున్సిపల్, వైద్య శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నాం. భక్తులు సౌకర్యవంతంగా నిమజ్జనం పూర్తిచేసుకోవడానికి అవసరమైన సహాయం అందించాం అని తెలిపారు. ధర్మవరం పట్టణంలో గణపతి నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా జరగడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# కళ్లు, చెవులు ఉన్నా.. వైసీపీ నాయకులు చూడరు, వినరు

**సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ హిట్ అని మహిళలంటున్నారు**

**స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**అనంతపురం రూరల్ మండలంలో మహిళలతో భారీ ర్యాలీ**

**డ్వాక్రా మహిళలకు రూ.23కోట్ల రుణాల పంపిణీ**

**పథకాలు అమలు చేశాం కాబట్టే కాలర్ ఎగురవేసి జనంలోకి వస్తున్నాం**



రాప్తాడు : వైసీపీ నాయకులకు కళ్లు, చెవులు ఉన్నా... కనపడలేదు, వినపడలేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ పేరుతో అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో స్త్రీశక్తి పథకం విజయోత్సవ ర్యాలీ అనంతరం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలతో కలిసి పాపంపేట జియో ఆఫీస్ నుండి జొన్న ఐరన్ మార్ట్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళలంతా సూపర్ సిక్స్-సూపర్ హిట్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతపురం రూరల్ మండలంలోని డ్వాక్రా మహిళలకు 23కోట్ల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. మండల పరిధిలో మొత్తం 236సంఘాలు ఉండగా.. 1700మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ మహిళను కదిలించినా



సంతోషం కనిపిస్తోందన్నారు. మహిళల విద్యాభివృద్ధికి 2004 లోనే సైకిళ్లను పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని.. సూపర్ సిక్స్ అని చెప్పి, సూపర్ హిట్ చేసి చూపించామన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ఒకేసారి వెయ్యి పెంచి 4



వేల రూపాయలు పింఛన్, ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 13వేల ఆర్థిక సాయం, అన్నదాత సుఖీభవ మొదటి విడతగా 7 వేలు, దీపం పథకం కింద ఉచితంగా మూడు సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా 16వేల 347 టీచర్ పోస్టులు ఇచ్చామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. మహిళలకు ఎప్పుడూ లేని విధంగా రుణాలు ఇస్తున్నారని సునీత అన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి పనులు చేస్తుంటే సైకో జగన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు ఇష్టమొచ్చినట్టు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ రోజైనా



ధైర్యంగా ఇలా జనంలోకి వచ్చారా అని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రభుత్వం పై నిత్యం విష ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మేము పథకాలు ఇచ్చామో లేదో మీ ఇంట్లో పని చేసే వారిని అడిగినా చెబుతారన్నారు. పార్టీలకతీతంగా ఇప్పటికే అన్ని పథకాలు అమలు చేస్తున్నామని.. త్వరలోనే ప్రతి మహిళకు



1500అందించే పథకం కూడా ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సునీత మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గం మార్గంలో కురుగుంట వరకు మహిళలతో మాట్లాడుతూ జీరో ఫేర్ టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలతో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వలన ఎంత మేర మీకు లబ్ధి కలుగుతోందన్నది ఆరా తీశారు. మహిళలు ఈ పథకంపై సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు...

# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

అనంతపురం,: సెప్టెంబర్ 01వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని



కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి :**

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీఝఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కిశే.పల్లె ఉమా వర్ధంతికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు.

**పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.**

**మీరు ఇచ్చిన ధైర్యం మీరు చూపిన అభిమానం ఎనలేనిది .**

**అది ఎన్నడూ మా కుటుంబం మరువదు.**

**మా కష్టసుఖాల్లో భాగస్వాములైన**

**ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి వందనాలు.**

**పల్లె కుటుంబ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలల**

**చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి**

పుట్టపర్తి : మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ శే.పల్లె ఉమా గారి 7వ వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పల్లె కుటుంబ సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,శ్రీబాలాజీ విద్యాసంస్థల చైర్మెన్ పల్లె వెంకటకృష్ణకిశోర్ రెడ్డి లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిన్నటి రోజున (శనివారం)రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో జరిగిన పల్లె ఉమా వర్ధంతి కార్యక్రమానికి విచ్చేసిన అనంతపురం ,శ్రీసత్యసాయి ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు ఎంపీ తో పాటు,మాజీ ప్రజా ప్రతినిధులు ,ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వైద్యులు ,ప్రభుత్వ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు మరియు ముఖ్యంగా మా మా కుటుంబం పై ఎంతో నమ్మకం ,విశ్వాసం ,అభిమానంతో ఈ వర్ధంతికి వేలాదిగా తరలివచ్చిన పుట్టపర్తి



నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా పల్లె కుటుంబం రుణపడి ఉంటామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె సింధూర రెడ్డి, పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తెలిపారు. నిన్నటి రోజున పల్లె ఉమా గారు చనిపోయిన దినం మా కుటుంబానికి ఒక చీకటి రోజు అయినప్పటికీ ఇది మా హృదయంలో ఎంతో బాధిస్తున్నప్పటికీ ,అన్ని పనులు వదులుకొని ఈ వర్ధంతి కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన మరి ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు చూపిన అభిమానం ,ప్రేమ, ఆప్యాయతలు ఆ బాధను మాకు తెలియకుండా చేశాయనీ భావిస్తున్నాము. దీంతో భవిష్యత్ లో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల కోసం మా కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మా కుటుంబానికి మీరు ఇచ్చిన ధైర్యం ,మరువలేనిదన్నారు.మా ప్రాణం ఉన్నంతవరకు ఈ ప్రాంత ప్రజలకు పదవి ఉన్నా లేకపోయినా సేవలు అందిస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మరోసారి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తామని అందుకు సహాయ సహకారాలు అందించిన కూటమి పార్టీల నాయకులకు కార్యకర్తలకు మరి ముఖ్యంగా మాకు అన్ని విధాలుగా కష్టసుఖాల్లో అండగా నిలిచి మా విజయాల్లో మాకు వెన్నెముకగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పల్లె కుటుంబం తరఫున మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ వాసవి మాత సాక్షిగా ఏపీ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావం

**ఏపీ రాష్ట్ర కన్వీనర్ గా కలంకౌంటర్ దినపత్రిక అధినేత సిహెచ్ రవికుమార్**

**కో కన్వీనర్లు గా దేవతి భగవాన్ నారాయణ, భవిరిశెట్టి రామారావు,ఓబుల శెట్టి రాధాకృష్ణ, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,జి శ్రీనివాస్**

పెనుగొండ, : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కలం యోధుడు, కలంకౌంటర్ దినపత్రిక అధినేత సిహెచ్ రవికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పాదాల చెంత ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం వైభవంగా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి ఆర్యవైశ్య జర్నలిస్టులు సుమారు 200 మంది హాజరయ్యారు. శ్రీ లక్ష్మీనరసింహా కళ్యాణ మండపము నందు ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలనం చేసి, వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి సభను ప్రారంభించారు. ఈ సహ కార్యక్రమంలో అందరూ కలిసి రాష్ట్ర కన్వీనర్ గా సిహెచ్ రవికుమార్ ను, కో కన్వీనర్లుగా మంగళగిరి కి చెందిన దేవతి భగవన్ నారాయణ ను, పల్నాడు జిల్లాకు చెందిన భవిరిశెట్టి రామారావు ను, ప్రకాశంజిల్లాకు చెందిన ఓబులశెట్టి రాధాకృష్ణను, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన డాక్టర్ చక్కా వెంకట కేశవరావు ను వైజాగ్ జిల్లాకు చెందిన జి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ



సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టులందరూ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఒక వేదిక మీదకు రావడం రాష్ట్ర చరిత్రలో శుభపరిణామం అని అన్నారు. తనను రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య పెద్దలు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఇలాంటి ఆర్యవైశ్య పెద్దల ఆశీస్సులతో, అందరి సహాయ సహకారంతో జర్నలిస్టుల సంక్షేమం కోసం సేవ చేయడానికి తనకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. దేవతి భగవాన్ నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య జర్నలిస్టులు అందరూ ఒక వేదిక మీదకి రావడం శుభ సూచకమని అన్నారు. ఆర్యవైశ్యు జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

రాధాకృష్ణ మాట్లాడుతూ తనను రాష్ట్ర కో కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ఆర్యవైశ్య జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమానికి తాను కృషి చేస్తానని, ఆర్యవైశ్య జర్నలిస్టులందరూ ఒకచోట కలవడం పండుగ వాతావరణం సంతరించుకుంది అని అన్నారు. జి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్య జర్నలిస్టులందరూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మన సంస్థకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. తనను కో కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రామారావు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఆర్యవైశ్య జర్నలిస్టులలో చైతన్యం రావడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. తనను కో కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ కేశవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అంటే సామాజిక సేవకులని అటువంటి సామాజిక సేవకులే జర్నలిస్టులు అయితే సమాజానికి, ఆర్యవైశ్యులకు ఇంకా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తనను కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ జిల్లాల ఆర్యవైశ్య జర్నలిస్టులు తమ తమ అనుభవాలను, వారి ద్వారా సమాజానికి చేసిన సేవలను అందరితో పంచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన జర్నలిస్టులందరూ రవి కుమారును ఘనంగా సన్మానించారు. కోక్ కన్వీనర్లుగా ఎన్నికైన వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందస్తు పుట్టినరోజు వేడుకలను జనసేన నాయకులు, కార్యకర్తలు జరుపుకున్నారు...

### కేక్ కట్ చేసిన అనంతరం వంద మంది పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు...



వరదయ్యపాలెం :ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తవుతోందని 12 సంవత్సరాలుగా ఆయన ఆశయ సాధన కోసం మేమంతా కలసికట్టుగా పనిచేస్తున్నామని, రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ గారు రావడం కేవలం ప్రజలకు సేవ చేయడం కోసమే నని దానికోసం ఎంతో లగ్జరీ జీవితాన్ని వదులుకొని తన శక్తికి మించి ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నారని మీ అందరి ఆశీస్సులు మా ప్రియతమ నాయకుడు పవన్ కళ్యాణ్ గారికి ఉండాలని దాన్ని మించి జనసైనికులమైన మేము పవన్ కళ్యాణ్ వీరాభిమానుల్లా ఏమి కోరుకోవటం లేదని... తెలిపారు.... ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, జానకి రామయ్య, పసుపులేటి విజయ్ కుమార్, శ్రీధర్, దొడ్డి శేఖర్, రెడ్డి శేఖర్, %ఖదీ+% గురుదేవ్, శ్రీను నాయుడు, పురుషోత్తం, మునుభూషణం, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, అంజూర్ చక్రధర్, బివిసి నెంబర్, త్యాగరాజ్, ఆర్ మురళి, రాఘవేంద్ర బాబు, మోహన్, చలపతి, దిలీప్, జనసేన మండల నాయకులు నియోజకవర్గ నాయకుల తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బై బై గణేశా ఉత్సాహంగా ఉల్లాసంగా గణేష్ నిమజ్జన వేడుకలు.



పులివెందుల అర్బన్: :పులివెందుల పట్టణంలోని ఆదివారం గణేష్ నిమజ్జన వేడుకలు ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రారంభమయ్యాయి వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆదివారం దాదాపు అన్ని పట్టణ గ్రామాలలో వినాయక విగ్రహాలను నేలకొల్పి ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు పులివెందుల పట్టణంలోని అన్నివిగ్రహాలతో పాటు ఇస్లాంపురంలోని కార్తీక్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహం నిమజ్జనానికి ఉత్సాహంగా ఉల్లాసంగా సాగాయి ఐదో రోజు వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతో బాణా సంచాలు పేలుస్తూ రంగులు చల్లుకుంటూ కేరింతలతో నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి తరలి వెళ్లారు పట్టణంలో 95% వరకు నిమజ్జనం వేడుకలు నిర్వహించినట్లు గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు వెల్లడించారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ పులివెందుల పర్యటన



పులివెందుల : సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ పులివెందుల పర్యటించునట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఒకటవతేదీమధ్యాహ్నం 3 గంటలకు పులివెందుల చేరుకుని భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. రెండవతేదీపులివెందుల నివాసం నుంచి బయలుదేరి ఉదయం 7.15 గంటలకు ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి లింగాల మండలం అంబకపల్లి చేరుకుని గంగమ్మ కుంట వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం పులివెందుల చేరుకుని క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు, రాత్రికి అక్కడి నివాసంలో బసచేస్తారు అనంతరం. మూడవ తేదీఉదయం 7 గంటలకు పులివెందుల నుంచి తిరుగు పయనమవుతారు.


## “కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికిఆర్థిక సహాయం. ”అందించిన మానవత స్వచ్ఛంద సంస్థ



పులివెందుల : మానవత నెలవారి సమావేశము 31-8 -2025 ఆదివారం ఉదయము ఎనిమిదిన్నర గంటలకు గీతా మందిరము నందు మానవత ప్రెసిడెంట్ శ్రీ జి చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన జరిగినది.ఈ ముఖ్య అతిథులు గా టి పుల్లారెడ్డి ,హార్టికల్చర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు మరియు ఆర్ నాగరాజు హాజరైనారు. మానవత చైర్మన్ డివి కొండారెడ్డి ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి సంస్థ యొక్క ఉద్దేశములను సంస్థ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. సభ్యత్వ నమోదుకు సెప్టెంబరు 15వ తేదీ గడువుగా ప్రకటించి 600 ల సభ్యత్వం లను పూర్తి చేయుటకు అందరూ సహకరించవలసినదిగా కోరడమైనది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజములో మానవతా విలువలను పెంపొందింప చేయవలసినది గా మరియు పర్యావరణ పరిరక్షణ ,రక్తదాన శిబిరములను ఏర్పాటు చేయవలసినదిగా సూచించారు. మహేశ్వరరెడ్డి మరియు కృష్ణారెడ్డి మానవత సంస్థ యువతకు ప్రాధాన్యం ఇచ్చి వారి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేయవలసినదిగా సూచించడం జరిగింది. ఈ సమావేశంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఎస్ నజ్మీయ ఎనిమిదవ తరగతి విద్యార్థినికి చికిత్స ఖర్చులకు గాను మానవత సంస్థ మరియు మానవతామూర్తులు కలిసి 17వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ముఖ్య అతిథులను శాలువా మెమెంటులతో మానవతా సంస్థ సత్క రించింది.సమావేశానికి హాజరైన సభ్యులకు కీర్తిశేషులు వెన్నపూస శ్రీనివాసరెడ్డి రిటైర్డ్ ఎంఈఓ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అల్పాహారమును ఏర్పాటు చేశారు. సమావేశము జాతీయ గీతాలాపన తోముగిసినది. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాన్నిప్రజలకు సమాచారం అందించిన పాత్రికేయ బృందానికి అభినందనలు

### ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వాహకుడు కంభం తిరుమలరెడ్డి



పులివెందుల : ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగును నింపాలన్న మా సంకల్పానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన శంకర్ నేత్రాలయ సిబ్బంది, పాత్రికేయ బృందానికి మరియు రాజకీయాలను పక్కనపెట్టి మార్గదర్శకత్వం వహించిన ప్రజా ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వాహకుడు కంభం తిరుమలరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. పులివెందుల పట్టణంలో పది రోజులపాటు ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం కావడం పట్ల నిర్వాహకుడు కంభం తిరుమలరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ వైద్య శిబిరం విజయవంతనికి కృషిచేసిన శంకర నేత్రాలయ సిబ్బంది డాక్టర్స్ శంకరి గణేశన్, ఆర్తి రాజ్‌కుమార్ ఇన్‌చార్జ్ భానుప్రకాశ్ రెడ్డి, కుటుంబ సభ్యులు రామాంజనేయ రెడ్డి, అన్నయ్య వెంకట రెడ్డి కి, మేనల్లుళ్లు తిరుమల రెడ్డి, గంగి రెడ్డి, విష్ణువర్ధన్ లకు, స్నేహితులు రవి, భాస్కర్, బాబు, మధు, రామకృష్ణ, మహేష్, విశ్వ, మీడియా మిత్రులు సాక్షి మారుతి, యూట్యూబ్ హరి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, నరసరావుపేట నేచర్ నవీన్, సూర్య మురళి, స్థానిక ప్రింట్ మీడియా చైర్మన్ చంద్ర మరియు మీడియా బృందం, మార్గదర్శకత్వం అందించిన డాక్టర్ శాంత కుమార్, రాజకీయాలను పక్కన బెట్టి ప్రతి దశలోనూ నిస్వార్థ సహకారం అందించిన వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు ముఖ్యంగా ప్రత్యేక ప్రశంసలు అందించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మరియు పి.ఎ రాఘవ రెడ్డి తదితరులకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ వీరందరూ అందించిన ఉత్సాహం ప్రోత్సాహంతో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రయత్నిస్తానని తెలియజేశారు.

## పోలూరు జగన్నాథంకు తెలుగు తేజం అవార్డు.



వరదయ్యపాలెం: అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఈరోజు పలనాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్ లో తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం కు చెందిన ఉపాధ్యాయుడు, కవి ,జానపద కళాకారుడు పోలూరు జగన్నాథంకు ప్రముఖుల చేతుల మీదుగా తెలుగు తేజం అవార్డు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ గారు జాతీయ చైర్మన్ ఈశ్వరి భూషణం గారు మరియు నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబుగారు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు గారు మరియు జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మనవడు నరసింహారావు గారు, గుర్రం జాషువా గారి మనవరాలు తదితరులు పాల్గొన్నారు..

## కంటిని ప్రజలు జాగ్రత్తగా చూసుకోవాలి

### మానవతా సేవా సంస్థ చైర్మన్ చక్రపాణిరెడ్డి



వేంపల్లె : ప్రజలందరూ కంటిని జాగ్రత్తగా కాపాడుకొంటే అంధకారం అనేది ఉండదని కాబట్టి ప్రతి ఒక్కరూ కళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలని మానవతా సేవా సంస్థ చైర్మన్ చక్రపాణిరెడ్డి చెప్పారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాల ఆవరణంలో వేంపల్లి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో ఫాలో - అప్ - చెక్ - అప్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కంటి అపరేషన్లు చేయించుకున్న రోగులు అందరికి వైద్య పరీక్షలు చేసి సలహాలు, సూచనలను వైద్యులు ఇచ్చారు. ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్యుల బృందం ప్రతి ఒక్కరి కంటిని శ్రద్ధగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రత కోసం మానవతా సంస్థ ముందు ఉంటుందని చెప్పారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మానవతా సేవా సంస్థ అడిగిన వెంటనే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన అరవింద్ కంటి ఆసుపత్రి సిబ్బందికీ కృతజ్ఞతలు అన్నారు. సెప్టెంబర్ 21న మరోక్క వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వర్షాకాలం దోమకాటుకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్యజి



పులివెందుల : వర్షాకాలం రాకతో నీరు నిల్వ ఉండే పరిస్థితులు ఎక్కువవుతాయి. ఇలాంటి నీటిలో దోమల లార్వా విస్తరించి మలేరియా, డెంగ్యూ, చికున్‌గునియా, ఫైలేరియా వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. ఈ వ్యాధుల వల్ల చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతారు. కాబట్టి ప్రతి ఒక్కరూ దోమల నివారణ చర్యల్లో భాగస్వామ్యం కావాలి.

### ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు

ఇళ్లలో, ఆవరణలో ఎక్కడా నీరు నిల్వ ఉండనీయకూడదు. నీటి ట్యాంకులు, డ్రములు, బకెట్లు తప్పనిసరిగా మూతపెట్టాలి. పాడైన టైర్లు, కొబ్బరి బొండాలు,, సీసాలు, ప్లాస్టిక్ కప్పులు, గుంతల్లో నీరు నిల్వ కాకుండా తొలగించాలి. ప్రతి వారం నిల్వ నీటిని పూర్తిగా ఖాళీ చేసి శుభ్రపరచాలి. నీటి గుంటల్లో కిరోసిన్ చల్లితే దోమల లార్వా పెరగదు. సాయంత్రం నుండి ఉదయం వరకు దోమలు ఎక్కువగా కుడుతాయి కాబట్టి దోమతెరలు, వాడాలి. పిల్లలు, వృద్ధులు పూర్తిగా శరీరం కప్పే దుస్తులు ధరించాలి.

### ఆరోగ్య సూచనలు

జ్వరం, వాంతులు, కళ్ళు ఎర్రబడటం, శరీర నొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలు కనపడితే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి. డెంగ్యూ వంటి వ్యాధులలో స్వయంగా మందులు వాడకూడదు. వైద్యుల సూచనల మేరకే చికిత్స పొందాలి. ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వేలో ఆరోగ్య సిబ్బందికి సహకరించాలి.

### ప్రభుత్వ చర్యలు

ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్య విభాగం తరచూ ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహిస్తోంది.ప్రతి శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఫ్రైడే-డ్రైడే కార్యక్రమము సందర్భంగా ప్రజలకు అవగాహనా కల్పిస్తారు.

## గంగమ్మ ఒడిలోకి గణనాథుడు



పులివెందుల :పులివెందుల పట్టణ పరిధిలో వాడవాడలా పెద్దలు చిన్నారుల ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను ఆనందోత్సవాల మధ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం వినాయక చవితిని పండుగను పురస్కరించుకొని పులివెందుల పార్నపల్లి రోడ్డు సాయిబాబా గుడి సమీపాన మరియు వాడవాడలా ఆయా మండపాల స్థాయిలలో గణనాధుని కొనుగోలు చేసి మొదటి రోజు నుండి గణనాథుని విశేష పూజలు నైవేద్యాలు మొదలుపెట్టి ప్రతిరోజు సాంస్కృతిక మరియు డీజే లాంటి కార్యక్రమాలతో పెద్దలు చిన్నారులు తారుతమ్యం లేకుండా గణనాథుడి వద్ద సంతోషంగా గడపడం ఇలాంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా ఐదవ రోజు ఆదివారం కొలువు తీరిన గణనాధుని గంగమ్మ వడిలోకి చేర్చేందుకు పిల్లలు పెద్దలు రంగోలి మధ్య డాన్సులు తదితర కార్యక్రమాలతో వినాయకుని నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా గుడి ప్రాంతంలో ఉన్న చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



## వినాయకుని నిమజ్జనంలో జాగ్రత్తలు తీసుకొండి

### సిఐ నర్సింహులు



వేంపల్లె : వినాయకుడి నిమజ్జనంలో నిర్వహకులు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ నర్సింహులు పేర్కొన్నారు. వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో నిలపిన వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం గ్రామోత్సవం నిర్వహించారు. దీంతో వినాయకుని గ్రామోత్సవం చేసే వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు సిఐ నర్సింహులు సూచనలు సలహాలు ఇచ్చి త్వరగా గ్రామోత్సవం చేపట్టాలని ఆదేశించారు. రహదారిలో వెళ్లే ప్రజలపై, వాహనదారులపై రంగులు చల్లాకుండా, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా గ్రామోత్సవం చేయాలని కోరారు. నిమజ్జనం చేసే సమయంలో పిల్లలను వెంట తీసుకొని వెళ్లకూడదని చెప్పారు. నిమజ్జనంలో ప్రమాదవశాస్తు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాబట్టి అలాంటి ప్రమాదాలు జరగకుండా ఉత్సవ కమిటీ బాధ్యత తీసుకోవాలని కోరారు. గ్రామోత్సవం చేసే అన్ని విగ్రహాల వద్దకు సిఐ వెళ్లి సూచనలు చేశారు.

## పుల్లయ్య తోటలో రూ 1.20 లక్ష పలికిన లడ్డు



వేంపల్లె : స్థానిక పుల్లయ్య తోటలో వేసిన లడ్డు వేలం పాటలో రూ 1.20 లక్షల పలికినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. వినాయక వేడుకలు సందర్భంగా పుల్లయ్య తోటలో పెట్టిన వినాయకుడి మండపం వద్ద ఆదివారం 16 కేజీల లడ్డును వేలం పాట వేశారు. దీంతో అ కాలనీకి చెందిన దయ్యం శ్రీనువాసులు రెడ్డి రూ 1.20 లక్ష ను పాడి వేలం పాట ద్వారా వినాయకుడి లడ్డును దక్కించుకున్నారు. అలాగే కలశం కూడ మురళి నాథ్ రెడ్డి అనే వ్యక్తి రూ 23 వేలు పాడి దక్కించుకున్నారు. లడ్డు, కలశం దక్కించుకున్న ఇరువురిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా శాలువతో సత్కరించారు.

## టిడిపి నాయకుడు వీరభద్రారెడ్డిని పరామర్శించిన తూగుట్ల రాఘవరెడ్డి



పులివెందుల : పులివెందులపట్టణంలోని వైయస్ రాజారెడ్డి కాలనీలో నివాస ముంటున్న టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి వీరభద్ర రెడ్డిని ఆదివారం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ,టిడిపి కడప పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడు తూగుట్ల రాఘవరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వీరభద్రారెడ్డి ఇటీవల కంటి సమస్యతో కడప ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకొని. తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న తూగుట్ల రాఘవరెడ్డివీరభద్రారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆయనతో మాట్లాడారు. ఆరోగ్యానికి జాగ్రత్త చుసుకోవాలని తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకులప్రసాద్, తోట వెంకట బాలాజీ చంద్రహాస్ రెడ్డి, జాఫర్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనార్ధన్ బాబు సేవలు మరువలేనివి

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల : ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఆదర్శప్రాయుడు జనార్ధన్ బాబు అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల మండల పరిషత్ కార్యాలయంలో పదవి విరమణ చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ జనార్ధన బాబు సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వివాదారహితుడు, మితభాషి, నిరంతరం శ్రమించే యోధుడు జనార్ధన్ బాబు అని ప్రశంసించారు. విధి నిర్వహణలో ఏనాడు కూడా అలసత్వం వహించకుండా తనకు చెప్పిన పని సకాలంలో పూర్తిచేసి అటు అధికారులతో ఇటు ప్రజలతో మన్ననలు పొందేవారు జనార్ధన్ బాబు అని పేర్కొన్నారు. తనకు చిన్నప్పటి నుంచి జనార్ధన్ బాబు తెలుసునని ఆయన పదవీ విరమణ అనంతరం సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం జనార్ధన్ బాబు దంపతులను ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి మారెడ్డి లతాలు సన్మానించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం తరపున ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి తదితరులు కూడా సన్మానించారు. అలాగే మండల పరిషత్ ఉద్యోగులు నూతనంగా ఎన్నికైన జడ్పిటిసి మారెడ్డి లతను కూడా సన్మానించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు అంగడి నాగేంద్ర, పద్మనాభ రెడ్డి, ఆలూరు ముని బాబు, ఎన్జీవో సంఘ నేత చవ్వా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు సన్మానించారు. అలాగే వివిధ శాఖల అధికారులు, రిటైర్డ్ అధికారులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో సింహాద్రిపురం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ,ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి, రిటైర్డ్ ఎంపీడీవో ముకుంద రెడ్డి, రిటైర్డ్ తహసిల్దార్ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు గజ్జల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు రంగనాయకులు రాయల్, సీనియర్ అసిస్టెంట్లు పాలెం శివ శంకర్ నాయుడు, ఐసిడిఎస్ అధికారి తోటమ్ శెట్టి సుధాకర్ పలువురు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## మహిళా కోలాటాల మధ్యగణనాథుని నిమర్జన వేడుకలు



సింహాద్రిపురం : సింహాద్రిపురం గ్రామం బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన భారీ వినాయకుని భక్తజన సమూహం మధ్య మహిళల కోలాటాల మధ్య గణనాథుని నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకుని బుధవారం నుండి ఆదివారం వరకు ఆయా మండపాలలో కొలువుతీరిన గణనాధునికి విశేష పూజలు నిర్వహించి ఆదివారం అత్యంత శోభాయమానంగా అట్టహాసంగా భక్తజన సమూహం మధ్య ఆందోత్సవాలతో పిల్లలు పెద్దలు మహిళలు కలసి గణనాథుని నిమజ్జన కార్యక్రమాలలో జై గణేష జై జై గణేశా అంటూ నినాదాలతో గణనాధుని నిమజ్జనాలు పురవీధుల గుండా ఘనంగా నిర్వహించగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గణనాధుని నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఒక గణనాధుని నిడివెల్ల గ్రామంలో వద్ద నిమజ్జనానికి తరలించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు, పెద్దలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళ క్రాస్ వద్ద వరుసగా క్షుద్ర పూజల కలకలం







ఆత్మకూర్ : ములుగు నుండిహనుమకొండ వెళ్లే జాతీయ రహదారిపై నీరుకుల్లా క్రాస్ వద్ద వరుసగా జరుగుతున్న క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. ఆత్మకూరు గ్రామానికి చెందిన రామకృష్ణ టిఫిన్ సెంటర్ నిర్వహించే స్థలంలో తెల్లవారుజామున రహదారి పక్కన నిమ్మకాయలు, ఎర్రగుడ్డలు, పసుపు, కుంకుమ, రక్తపు మరకలు కనిపించడం ప్రజల్లో భయాందోళన కలిగిస్తోంది. ఈ క్రాస్ వద్ద టిఫిన్ సెంటర్ నడుపుతున్న రామకృష్ణ మాట్లాడుతూ “నాతో వ్యాపారం తట్టుకోలేక కొందరు ఇలాంటి క్షుద్ర పూజలు చేస్తున్నారు. రాత్రి రహస్యంగా పూజా సామగ్రి నా టిఫిన్ సెంటర్ దగ్గర పడేస్తున్నారు. నన్ను భయపెట్టాలని చూస్తున్నారు. కానీ నేను ఎలాంటి క్షుద్ర పూజలకు భయపడేది లేదు” అని ఘాటుగా స్పందించారు. వరుసగా క్షుద్ర పూజలకు పాల్పడుతూ తనను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని అధికారులు గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రామకృష్ణ వేడుకుంటున్నారు.

## మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



పరకాల : గణపతి నవరాత్రుల శుభసందర్భంగా పరకాల పట్టణంలోని భూపాలపల్లి రోడ్డు ఆటోనగర్ లో మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో రఘుపతి, రాజు లు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణనీయ సంఖ్యలో భక్తులు ఈ మహా అన్నదానంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి ఒక్కరికి ఆహారం పంచుతూ భక్తులందరికీ సంతృప్తి కలిగించేలా మెకానిక్ యూనియన్ సభ్యులు అన్నదాన సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యమని, భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. స్థానిక ప్రజలు, భక్తులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. గణపతి నవరాత్రుల ఆధ్యాత్మిక శోభను మరింత విస్తరింపజేసేలా ఈ మహా అన్నదానం నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏకు కిరణ్, అల్లం సురేష్, ఏకు కర్ణాకర్, తోట రవీందర్, అనిల్, రాజేందర్, దినేష్, రవి, మోరే పాణి, మోరే రమేష్, ఏకు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.